- aruhi group
www.mahaaprabha.com

నమస్తే మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

తెలుగు దినపత్రిక

బుధవారం
23-09-2026

సంపుటి : 01 సంచిక : 182 పేజీలు : 08 వెల : ₹5/-

తెలంగాణ , ఆంధ్రప్రదేశ్.

Published From RANGAREDDY TELANGANA.RNI NO : TGTEL/26/A0738 VOLUME 01 ISSUE182 NAMASTEY MAHAAPRABHA



Mr. NAKKA RAJU
Chairman of Mahaaprabha

వారం రోజులపాటు వానలు..

- తెలంగాణ, ఏపీ సహా ఏడు రాష్ట్రాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు
- సెప్టెంబర్ 28 వరకు పలు ప్రాంతాల్లో వర్షాలు కొనసాగే అవకాశం
- బంగాళాఖాతంలో ఈదురుగాలులు, తుపానుల ముప్పు
- మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరిక
- మధ్యప్రదేశ్, విదర్భలో సెప్టెంబర్ 22 నుంచి 27 వరకు వర్షాలు
- ఛత్తీస్‌గఢ్‌లో సెప్టెంబర్ 28 వరకు వర్షాలు కురిసే అవకాశం
- ఒడిశా, ఝార్ఖండ్, బిహార్, పశ్చిమ బెంగాల్, సిక్కింలోనూ భారీ వర్షాలు
- గంటకు 70 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం
- ఏపీ, తెలంగాణ, కేరళ, కర్ణాటకలో భారీ వర్షాలకు అవకాశం
- వారం రోజుల వాతావరణ పరిస్థితులపై ఐఎండీ హెచ్చరిక

02



ఆసియా క్రీడల్లో భారత్‌కు తొలి స్వర్ణం

- మహిళల క్రికెట్ జట్టు ఘన విజయం
- ఫైనల్లో శ్రీలంకపై 147 పరుగుల భారీ విజయం
- వరుసగా రెండోసారి స్వర్ణ పతకం కైవసం
- టోర్నీ ఆద్యంతం టీమిండియా అద్భుత ఆధిపత్యం
- భారత జట్టును అభినందించిన ప్రధాని మోదీ
- క్రీడాకారిణుల ఆత్మవిశ్వాసం, సమష్టి కృషిపై ప్రశంసలు
- ఎంఎంఏలో పతకం సాధించిన సుచికా తరియల్‌కు అభినందనలు
- భారత జట్టుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుభాకాంక్షలు
- షఫాలీ, స్మృతి భాగస్వామ్యంపై సచిన్ ప్రశంసలు
- బౌలర్ల ప్రతిభను కొనియాడిన క్రికెట్ దిగ్గజం సచిన్
- దేశం గర్వించే విజయం సాధించారని ప్రధాని మోదీ వెల్లడి

02



దళితులు, గిరిజనులకు భరోసా

ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబాటు

- కేసుల దర్యాప్తు, విచారణ పురోగతిపై సీఎం సమీక్ష
- ఐదేళ్లలో ఎస్సీ, ఎస్టీలపై అట్రాసిటీ కేసులు తగ్గాయని వెల్లడి
- 73 గ్రామాల్లో అధికంగా కేసులు నమోదవుతున్నాయని గుర్తింపు
- జిల్లా స్థాయి నిఘా కమిటీలు క్రమం తప్పకుండా సమావేశం కావాలి
- బాధితులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని ఆదేశం
- గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు విడుదల చేయాలని సూచన
- బాధిత కుటుంబాలకు సకాలంలో సహాయం, పునరావాసం అందించాలి
- విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధితోనే సామాజిక మార్పు సాధ్యమని వ్యాఖ్య
- అణచివేతను అధిగమించేందుకు రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేయాలని పిలుపు
- అట్రాసిటీ కేసులపై చిత్తశుద్ధితో పనిచేయాలని అధికారులకు ఆదేశాలు
- సచివాలయంలో జరిగిన సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి

దళితులు, గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని సీఎం ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధితోనే సమాజంలో మార్పు సాధ్యమని పేర్కొన్నారు. సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి ఉన్నత నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశానికి సీఎం అధ్యక్షత వహించారు. కేసుల దర్యాప్తు, విచారణ, బాధితులకు పరిహారం, పునరావాసంపై సమీక్షించారు. అట్రాసిటీ కేసుల్లో బాధితులకు పరిహారం వెంటనే అందించాలని అధికారులను ఆదేశించారు. బడ్జెట్‌తో సంబంధం లేకుండా గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు విడుదల చేయాలని సూచించారు. అధిక కేసులు నమోదవుతున్న 73 గ్రామాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, జిల్లా స్థాయి కమిటీ సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు.
ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల్లో ఎస్సీ, ఎస్టీలకు తగిన ప్రాధాన్యం ఇస్తున్నామని సీఎం తెలిపారు. విద్యతోనే అసమానతలు, అణచివేతకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొంటూ.. పిల్లలను చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.

అట్రాసిటీ కేసులపై
ఉన్నత స్థాయి కమిటీ సమావేశం

02





ఆఫ్గన్‌పై పాక్ దాడులను ఖండించిన భారత్

- పాక్ ఆధిపత్య, ఆక్రమణ ధోరణికి నిదర్శనమని వ్యాఖ్య
- కునార్, పక్తిక ప్రావిన్స్‌లలో పాక్ వైమానిక దాడులు
- దాడుల్లో పలువురు పౌరులు మృతి.. మరికొందరికి గాయాలు
- సాధారణ పౌరులు, నిర్మాణాలే లక్ష్యంగా దాడులు
- పాక్ చర్యలతో ప్రాంతీయ శాంతి, భద్రతకు విఘాతం
- ఆఫ్గన్ సార్వభౌమత్వంపై పాక్ దాడి చేస్తోందని విమర్శ
- మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన భారత్
- క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష
- ఆఫ్గన్ స్వాతంత్ర్యం, సార్వభౌమత్వానికి భారత్ మద్దతు
- ఆఫ్గన్ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని వెల్లడి
- పాక్ దాడులకు ప్రతిదాడులు చేస్తామని తాలిబన్ల హెచ్చరిక
- పాక్ దాడులను తీవ్రంగా ఖండించిన విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్

02



ఏపీలో రైతుల కేరింతలు.. తెలంగాణలో ఆక్రందనలు

- విద్యుత్ వ్యవస్థ నిర్వహణలో ప్రభుత్వం విఫలమైందని విమర్శ
- 4 వేల మెగావాట్ల సామర్థ్యమున్న యాదాద్రిలో 400 మెగావాట్ల ఉత్పత్తే
- యాదాద్రికి నాణ్యత లేని బొగ్గు వినియోగిస్తున్నారని ఆరోపణ
- కొత్తగూడెంలో 800, భద్రాద్రిలో 540 మెగావాట్ల ఉత్పత్తి నిలిచిందని వెల్లడి
- 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలున్నా కొరత ఎందుకని ప్రశ్న
- క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్తే పోలీసులు అడ్డుకున్నారని వ్యాఖ్య
- ఎన్టీపీసీ నుంచి రావాల్సిన 800 మెగావాట్ల విద్యుత్‌పై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన నేత
- సింగరేణి విద్యుత్‌ను కాదని రాజస్థాన్‌తో పీపీఏ ఎందుకని నిలదీత
- తెలంగాణ రైతులకు 7 నుంచి 8 గంటల కరెంటు కూడా ఇవ్వడం లేదని ఆరోపణ
- శ్రీశైలం జలాలను కుప్పం తరలిస్తున్నా తెలంగాణ ప్రాజెక్టులకు నీరు ఇవ్వడం లేదని విమర్శ
- ఎల్‌నినో పేరుతో ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుతున్నారని ఆరోపణ
- ఏపీలో రైతులు సంతోషంగా ఉంటే తెలంగాణలో రైతుల ఆక్రందనలు వినిపిస్తున్నాయని వ్యాఖ్య
- తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాజీ మంత్రి హరీశ్‌రావు వెల్లడి

హైదరాబాద్ సెప్టెంబర్ 22(మహా ప్రభ)
విద్యుత్ వ్యవస్థ నిర్వహణలో ప్రభుత్వం ఫెయిల్ అయిందని.. యాదాద్రి పవర్ ప్లాంట్ పూర్తి సామర్థ్యం 4 వేల మెగావాట్లకు 400 మెగావాట్లు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ విజన్ తో దేశంలో ఎక్కడా లేని విధంగా యాదాద్రి అల్ట్రా మెగా ధర్మల్ పవర్ ప్లాంట్ ను నిర్మించారు.యాదాద్రికి జీ10, జీ11 క్వాలిటీ కోల్ కావాలి. కానీ జీ13,జీ14 క్వాలిటీ కోల్ వాడుతున్నారు. బొగ్గు వాడకంలో నాణ్యతా లోపం ఉంది. కొత్తగూడెంలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఆగింది. భద్రాద్రిలో 540 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఆగింది. 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలు ఉంటే ఈ రోజు బొగ్గు కొరత ఎందుకు ఏర్పడుతుంది. ఈ నిల్వలు ఎక్కడ అని

-మిగతా 2 లో



వందేమాతరం గీతాలాపన పొరుల వ్యక్తిగతం

- ఎన్ని చరణాలైనా ఆలపించవచ్చు
- సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు
- సింగర్ టిఎం కృష్ణ పిటిషన్ నేపథ్యంలో కేంద్రానికి నోటీసులు



దసరాకు కొత్త పింఛన్లు

- చేయూత పథకం కింద కొత్త లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ
- దసరాలోపు క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలని ఆదేశాలు
- అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించేందుకు సూచన
- వితంతువులు, వికలాంగులకు కొత్త పింఛన్లు
- గీత, చేనేత కార్మికులకు పింఛన్ల మంజూరు
- ఒంటరి మహిళలు, డయాలసిస్ బాధితులకు అవకాశం
- ఫైలేరియా బాధితులకు కూడా కొత్త పింఛన్లు
- ఏడు కేటగిరీల వారికే ఈసారి పింఛన్ల పంపిణీ
- దసరాలోపు ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సీతక్క ఆదేశం

హైదరాబాద్ సెప్టెంబర్ 22(మహా ప్రభ)
చేయూత పథకం కింద కొత్త పింఛన్లను దసరాలోపు లబ్ధిదారులకు అందజేసేందుకు సర్కార్ కసరత్తు చేస్తోంది. ఈ మేరకు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మంగళవారం సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్‌ను ఆదేశించారు. అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి దసరాలోపు క్షేత్రస్థాయి

-మిగతా 2 లో



రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

- 3 రాష్ట్రాల్లో 12 రాజ్యసభ స్థానాలకు పోలింగ్
- అత్యధికంగా యూపీలో 10 స్థానాలకు ఎన్నికలు
- ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్‌లో ఒక్కో స్థానం
- అక్టోబర్ 16న రాజ్యసభ స్థానాలకు పోలింగ్
- సెప్టెంబర్ 29న ఎన్నికల నోటిఫికేషన్
- అక్టోబర్ 6 వరకు నామినేషన్ల స్వీకరణ
- అక్టోబర్ 7న నామినేషన్ల పరిశీలన.. 9న ఉపసంహరణ
- అక్టోబర్ 16న సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు
- 4 రాష్ట్రాల్లో 28 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు
- బిహార్, కర్ణాటక, మహారాష్ట్ర, యూపీలో ఎమ్మెల్సీ ఎన్నికలు
- అక్టోబర్ 23న ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్, అదే రోజు లెక్కింపు
- ఎన్నికల షెడ్యూల్‌ను వెల్లడించిన కేంద్ర ఎన్నికల సంఘం

రిమ్స్ ఘటనకు సీఎం రేవంత్‌దే బాధ్యత



- షార్ట్‌సర్క్యూట్ ప్రమాదంలో ముగ్గురు చిన్నారుల మృతి
- మరో 23 మంది చిన్నారులకు గాయాలు
- క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని డిమాండ్
- పిల్లల వార్డులో ప్రభుత్వ పర్యవేక్షణ లోపించిందని ఆరోపణ
- కనీస నిర్వహణ లేకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని వ్యాఖ్య
- రిమ్స్ దుస్థితిపై పలుమార్లు హెచ్చరించినా పట్టించుకోలేదని విమర్శ
- రాష్ట్రవ్యాప్తంగా పిల్లల వార్డులు, ఐసీయూల్లో నిపుణులతో నిఘా తనిఖీలు చేయాలని సూచన
- భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని డిమాండ్
- మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరిన నేత
- రిమ్స్ ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

02

ఆదిలాబాద్ రిమ్స్‌లో షార్ట్‌సర్క్యూట్ ప్రమాదంలో ముగ్గురు చిన్నారులు మృతి చెందడం, మరో 23 మంది గాయపడటంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, పిల్లల వార్డులో పర్యవేక్షణ లోపం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ఆరోపించారు. గాయపడిన చిన్నారులకు మెరుగైన వైద్యం అందించడంతోపాటు మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల పిల్లల వార్డులు, ఐసీయూల్లో నిపుణులతో తనిఖీలు నిర్వహించి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు.

వారం రోజులపాటు వానలు..

- తెలంగాణ, ఏపీ సహా ఏడు రాష్ట్రాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు
- సెప్టెంబర్ 28 వరకు పలు ప్రాంతాల్లో వర్షాలు కొనసాగే అవకాశం
- బంగాళాఖాతంలో ఈదురుగాలులు, తుపానుల ముప్పు
- మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరిక
- మధ్యప్రదేశ్, విదర్భలో సెప్టెంబర్ 22 నుంచి 27 వరకు వర్షాలు
- ఛత్తీస్‌గఢ్‌లో సెప్టెంబర్ 28 వరకు వర్షాలు కురిసే అవకాశం
- ఒడిశా, ఝార్ఖండ్, బిహార్, పశ్చిమ బెంగాల్, సిక్కింలోనూ భారీ వర్షాలు
- గంటకు 70 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం
- ఏపీ, తెలంగాణ, కేరళ, కర్ణాటకలో భారీ వర్షాలకు అవకాశం
- వారం రోజుల వాతావరణ పరిస్థితులపై ఐఎండీ హెచ్చరిక



తెలంగాణ సహా ఏడు రాష్ట్రాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశాలున్నాయి. ఈ మేరకు ఇండియా మెటియోరోలాజికల్ డిపార్ట్‌మెంట్ (ఐఎండీ) ఆయా రాష్ట్రాలకు అలర్ట్ ప్రకటించింది. ఐఎండీ అంచనా ప్రకారం తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌గఢ్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయి.వారం రోజులపాటు ఇదే తరహా వాతావరణం ఉండే ఛాన్స్ ఉంది. బంగాళాఖాతంలో ఈదురుగాలులు, తుపానులు సంభవించే అవకాశం ఉందని, మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఐఎండీ సూచించింది. ఉత్తర భారత దేశానికి సంబంధించి జమ్మూ కాశ్మీర్, లదాక్ ప్రాంతాల్లో సెప్టెంబర్ 28 వరకు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది. ఉత్తరాఖండ్‌లో కూడా సెప్టెంబర్ 26-28 వరకు ఇదే తరహా పరిస్థితి ఉంటుంది. సెంట్రల్ ఇండియాకు సంబంధించి సెప్టెంబర్ 22 నుంచి 27 వరకు మధ్యప్రదేశ్, విదర్భలలో వర్షాలు పడుతాయి.చత్తీస్‌గఢ్‌లో సెప్టెంబర్ 28 వరకు కూడా వర్షాలు పడుతాయి. ఒడిశా, ఝార్ఖండ్, బిహార్, పశ్చిమ బెంగాల్, సిక్కింలలోనూ భారీ వర్షాలు పడుతాయి. అనేక చోట్ల గంటకు 70 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి. నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, అసోం, మేఘాలయలలో కూడా వానలు పడుతాయి. దక్షిణ భారత దేశానికి సంబంధించి ఏపీ, కేరళ, తెలంగాణ, కర్ణాటకలలో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది.

ఆసియా క్రీడల్లో భారత్‌కు తొలి స్వర్ణం

- మహిళల క్రికెట్ జట్టు ఘన విజయం
- ఫైనల్లో శ్రీలంకపై 147 పరుగుల భారీ విజయం
- వరుసగా రెండోసారి స్వర్ణ పతకం కైవసం
- టోర్నీ ఆద్యంతం టీమిండియా అద్భుత ఆధిపత్యం
- భారత జట్టును అభినందించిన ప్రధాని మోదీ
- క్రీడాకారిణుల ఆత్మవిశ్వాసం, సమష్టి కృషిపై ప్రశంసలు
- ఎంఎంఏలో పతకం సాధించిన సుచికా తరియల్‌కు అభినందనలు
- భారత జట్టుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుభాకాంక్షలు
- షఫాలీ, స్మృతి భాగస్వామ్యంపై సచిన్ ప్రశంసలు
- బౌలర్ల ప్రతిభను కొనియాడిన క్రికెట్ దిగ్గజం సచిన్
- దేశం గర్వించే విజయం సాధించారని ప్రధాని మోదీ వెల్లడి



ఆసియా క్రీడలు-2026 ' లో భారత్ స్వర్ణ పతకాల ఖాతాను ఘనంగా ప్రారంభించింది. మహిళా క్రికెట్ జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచి ఈ ఎడిషన్‌లో దేశానికి తొలి బంగారు పతకాన్ని అందించింది. ఫైనల్ పోరులో శ్రీలంక ను 147 పరుగుల భారీ తేడాతో ఓడించి వరుసగా రెండోసారి స్వర్ణాన్ని కైవసం చేసుకుంది. హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని టీమ్‌ఇండియా టోర్నీ ఆద్యంతం తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించింది.ఈ చారిత్రక విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందిస్తూ జట్టుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. భారత క్రికెట్‌కు ఇదొక అద్భుతమైన విజయమని అన్నారు. మన క్రీడాకారిణులు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించడం అభినందనీయమని కొనియాడారు. వారి ఆత్మవిశ్వాసం, నైపుణ్యం, సమష్టి కృషి అమోఘమని, ఈ విజయంతో దేశం గర్విస్తోందని అన్నారు. స్వర్ణం గెలిచిన జట్టు యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచిందని మోదీ ప్రశంసించారు. మరోవైపు ఆసియా క్రీడల్లో తొలిసారిగా ప్రవేశపెట్టిన ఎంఎంఏ విభాగంలో పతకం సాధించిన సుచికా తరియల్‌ను కూడా ప్రధానమంత్రి అభినందించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సైతం భారత జట్టును అభినందించారు. ఈ విజయం చరిత్రలో నిలిచిపోతుందని, రాబోయే తరాలకు, ముఖ్యంగా దేశంలోని యువతకు ఇది గొప్ప స్ఫూర్తిదాయకమని కొనియాడారు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండుల్కర్ స్పందిస్తూ.. షఫాలీ వర్మ, స్మృతి మంధానల అద్భుత భాగస్వామ్యాన్ని, బౌలర్ల ప్రతిభను ప్రత్యేకంగా ప్రశంసించారు.

ఆఫ్గన్‌పై పాక్ దాడులను ఖండించిన భారత్

- పాక్ ఆధిపత్య, ఆక్రమణ ధోరణికి నిదర్శనమని వ్యాఖ్య
- కునార్, పక్తిక ప్రావిన్స్‌లలో పాక్ వైమానిక దాడులు
- దాడుల్లో పలువురు పౌరులు మృతి.. మరికొందరికి గాయాలు
- సాధారణ పౌరులు, నిర్మాణాలే లక్ష్యంగా దాడులు
- పాక్ చర్యలతో ప్రాంతీయ శాంతి, భద్రతకు విఘాతం
- ఆఫ్గన్ సార్వభౌమత్వంపై పాక్ దాడి చేస్తోందని విమర్శ
- మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన భారత్
- క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష
- ఆఫ్గన్ స్వాతంత్ర్యం, సార్వభౌమత్వానికి భారత్ మద్దతు
- ఆఫ్గన్ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని వెల్లడి
- పాక్ దాడులకు ప్రతిదాడులు చేస్తామని తాలిబన్ల హెచ్చరిక
- పాక్ దాడులను తీవ్రంగా ఖండించిన విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్



: ఆఫ్గనిస్తాన్‌పై పాకిస్తాన్ జరుపుతున్న దాడుల్ని ఇండియా తీవ్రంగా ఖండించింది. ఇది పాకిస్తాన్ ఆధిపత్య, ఆక్రమణ ధోరణికి నిదర్శనమని ఇండియా వ్యాఖ్యానించింది. ఈ మేరకు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ మంగళవారం ప్రకటన చేశారు. ఇటీవలి కాలంలో ఆఫ్గనిస్తాన్‌పై పాకిస్తాన్ వరుస దాడులకు దిగుతోంది. గత వారం కూడా ఆఫ్గనిస్తాన్‌పై వైమానిక దాడులకు దిగింది. ఆఫ్గన్‌లోని కునార్, పక్తిక ప్రావిన్స్‌లలో పాక్ వైమానిక దాడులకు దిగింది. ఈ ఘటనల్లో పలువురు పౌరులు మరణించారు. మరికొందరు గాయపడ్డారు. తీవ్ర ఆస్తి నష్టం జరిగింది. యుద్ధ నీతికి వ్యతిరేకంగా సాధారణ పౌరులను, నిర్మాణాలను లక్ష్యంగా చేసుకుని పాకిస్తాన్ వైమానిక దాడులకు దిగుతోంది. పాక్ జరుపుతున్న ఈ దాడులపై ఇండియా ఆగ్రహం వ్యక్తం చేసింది. రణధీర్ జైశ్వాల్ స్పందిస్తూ పాక్ దాడుల్లో మరణించిన ఆఫ్గన్ పౌరులకు సంతాపం తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పొరుగుదేశ సార్వభౌమత్వంపై పాక్ దాడి చేస్తోందని జైశ్వాల్ విమర్శించారు. పాక్ చర్యల వల్ల ఈ ప్రాంతంలో శాంతి, భద్రతకు విఘాతం కలుగుతోందన్నారు. ఆఫ్గనిస్తాన్ స్వాతంత్ర్యం, సార్వభౌమత్వం, భౌగోళిక సమగ్రతకు ఇండియా మద్దతుగా నిలుస్తుందని జైశ్వాల్ ఉద్ఘాటించారు. ఆఫ్గన్ ప్రజల సంక్షేమానికి ఇండియా కట్టుబడి ఉందన్నారు. కొంతకాలంగా ఆఫ్గన్‌పై పాక్ వరుసగా దాడులు చేస్తోంది. ఈ దాడుల్లో ఆఫ్గన్ ప్రజలు అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారు. పాక్ దాడులపై తాలిబన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాకిస్తాన్‌పై ప్రతి దాడులకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

దసరాకు కొత్త పింఛన్లు

వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. కాగా చేయూత పథకంలోని అన్ని కేటగిరీలకు కాకుండా ఈ సారీ వితంతు, వికలాంగులు, గీత, చేనేత కార్మికులు, ఒంటరి మహిళలు, డయాలసిస్, ఫైలేరియా బాధితులు అనే ఏడు రకాల వారికి మాత్రమే పింఛన్లను అందించనున్నారు.

రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

- 3 రాష్ట్రాల్లో 12 రాజ్యసభ స్థానాలకు పోలింగ్
- అత్యధికంగా యూపీలో 10 స్థానాలకు ఎన్నికలు
- ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్‌లో ఒక్కో స్థానం
- అక్టోబర్ 16న రాజ్యసభ స్థానాలకు పోలింగ్
- సెప్టెంబర్ 29న ఎన్నికల నోటిఫికేషన్
- అక్టోబర్ 6 వరకు నామినేషన్ల స్వీకరణ
- అక్టోబర్ 7న నామినేషన్ల పరిశీలన.. 9న ఉపసంహరణ
- అక్టోబర్ 16న సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు
- 4 రాష్ట్రాల్లో 28 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు
- బిహార్, కర్ణాటక, మహారాష్ట్ర, యూపీలో ఎమ్మెల్సీ ఎన్నికలు
- అక్టోబర్ 23న ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్, అదే రోజు లెక్కింపు
- ఎన్నికల షెడ్యూల్‌ను వెల్లడించిన కేంద్ర ఎన్నికల సంఘం



న్యూఢిల్లీ,
రాజ్యసభ ఎన్నికలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. మూడు రాష్ట్రాల్లో (ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్) 12 రాజ్యసభ స్థానాలతో పాటు, బీహార్, కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ శాసనమండళ్లలో ఖాళీ కానున్న 28 స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. రాజ్యసభకు అక్టోబర్ 16న పోలింగ్ జరగనుండగా, శాసన మండలిలోని 28 స్థానాలకు అక్టోబర్ 23న ఎన్నికలు నిర్వహించనుంది. ఈ మేరకు ఈసీ షెడ్యూల్ ప్రకటించింది. ఉత్తరప్రదేశ్‌లో 10, ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్‌లో ఒక్కొక్క స్థానం చొప్పున మొత్తం 12 చోట్ల రాజ్యసభ ఎన్నికలు జరగనున్నాయి. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ నుంచి ఎన్నికైన సభ్యుల పదవీకాలం నవంబర్ 25తో ముగియనుంది. బెంగాల్‌లో టీఎంసీకి చెందిన రుక్మిణీ మల్లిక్ రాజీనామాతో ఖాళీ ఏర్పడింది. ఈ ఎన్నికల ప్రక్రియలో భాగంగా సెప్టెంబర్ 29న నోటిఫికేషన్ జారీ, అక్టోబర్ 6 వరకు నామినేషన్ల స్వీకరణ, అక్టోబర్ 7న నామినేషన్ల పరిశీలన, అక్టోబర్ 9 వరకు ఉపసంహరణకు అవకాశం ఇచ్చారు. అక్టోబర్ 16న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించి.. అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.
28 ఎమ్మెల్సీ స్థానాలు..
గ్రాడ్యుయేట్స్, టీచర్స్ నియోజకవర్గాల నుంచి ఆయా రాష్ట్రాల్లోని శాసనమండళ్లకు ఎన్నికయ్యే 28 స్థానాలకు అక్టోబర్ 23న పోలింగ్ జరగనుంది. బీహార్, కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఈసీ వెల్లడించింది. ఈ ఎన్నికలకు కూడా సెప్టెంబర్ 29న నోటిఫికేషన్ వెలువడనుంది. అక్టోబర్ 6 వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. అక్టోబర్ 7న పరిశీలన, అక్టోబర్ 9న ఉపసంహరణకు గడువు ముగుస్తుంది. అక్టోబర్ 23న పోలింగ్ నిర్వహించి అదే రోజు ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

వందేమాతరం గీతాలాపన పౌరుల వ్యక్తిగతం

-ఎన్ని చరణాలైనా ఆలపించవచ్చు
-సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు
-సింగర్ టిఎం కృష్ణ పిటిషన్ నేపథ్యంలో కేంద్రానికి నోటీసులు



న్యూఢిల్లీ:
వందేమాతరం గీతాలాపనకు సంబంధించిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మతపరమైన మనస్సాక్షి కారణాలతో వందేమాతరంలోని ఒకటి లేదా అంతకంటే ఎక్కువ చరణాలను ఆలపించని వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం ఉండకూడదనే అభిప్రాయాన్ని ధర్మాసనం వ్యక్తం చేసింది. వందేమాతరం ఆలాపనలో చరణాల సంఖ్య సదరు పౌరుడి వ్యక్తిగతమని పేర్కొన్నది. అయితే వందేమాతరం జాతీయ గీతమా, జాతీయ గేయమా అనే అంశాన్ని న్యాయస్థానం నిర్ణయించదని, జాతీయ చిహ్నాలకు సంబంధించిన నిర్ణయం ప్రజాస్వామ్య ప్రభుత్వ పరిధిలో ఉంటుందని స్పష్టం చేసింది. గాయకుడు టి.ఎం. కృష్ణ దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి. మొహనలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. కేంద్రం నిర్దేశించిన విధంగా అధికారిక కార్యక్రమాల్లో వందేమాతరం పూర్తి ఆరు చరణాలను ఆలపించాలనే నిబంధనను టి.ఎం. కృష్ణ సవాల్ చేశారు. వందేమాతరంలోని చివరి నాలుగు చరణాల్లో హిందూ దేవతలకు సంబంధించిన ప్రస్తావనలు ఉన్నందున వాటిని తప్పనిసరిగా ఆలపించాలనే నిబంధన వ్యక్తిగత మత స్వేచ్ఛ, మనస్సాక్షి హక్కులకు విరుద్ధమని పిటిషనర్ వాదించారు. వందేమాతరాన్ని ఆలపించకుండా ఉండటం లేదా గానం చేస్తున్న సభకు ఉద్దేశపూర్వకంగా అంతరాయం కలిగించడం వంటి చర్యలకు శిక్షలు విధించే అంశాన్ని సుప్రీంకోర్టు పరిశీలించనుంది. 1986లో వెలువడిన బిజోయ్ ఇమ్మాన్యుయేల్ కేసులో సుప్రీంకోర్టు నిర్దేశించిన సూత్రాలు వర్తిస్తాయని ధర్మాసనం పేర్కొంది.

దళితులు, గిరిజనులకు భరోసా

- -అట్రాసిటీ కేసులపై ఉన్నత స్థాయి కమిటీ సమావేశం
- -కేసుల దర్యాప్తు, విచారణ పురోగతిపై సీఎం సమీక్ష
- -ఐదేళ్లలో ఎస్సీ, ఎస్టీలపై అట్రాసిటీ కేసులు తగ్గాయని వెల్లడి
- -73 గ్రామాల్లో అధికంగా కేసులు నమోదవుతున్నాయని గుర్తింపు
- -జిల్లా స్థాయి నిఘా కమిటీలు క్రమం తప్పకుండా సమావేశం కావాలి
- -బాధితులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని ఆదేశం
- - గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు విడుదల చేయాలని సూచన
- --బాధిత కుటుంబాలకు సకాలంలో సహాయం, పునరావాసం అందించాలి
- - విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధితోనే సామాజిక మార్పు సాధ్యమని వ్యాఖ్య
- -అణచివేతను అధిగమించేందుకు రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేయాలని పిలుపు
- --అట్రాసిటీ కేసులపై చిత్తశుద్ధితో పనిచేయాలని అధికారులకు ఆదేశాలు
- --సచివాలయంలో జరిగిన సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి



హైదరాబాద్,
దళితులు, గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని, ఎస్సీ ఎస్టీలపై అణచివేతను అధిగమించేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పని చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.
సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం--1989 అమలుపై రాష్ట్ర స్థాయి ఉన్నత నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. రాష్ట్రంలో చట్టం అమలు, నమోదైన కేసులు, దర్యాప్తు పురోగతి, న్యాయస్థానాల్లో విచారణ, కేసుల పరిష్కారం, బాధితులకు అందుతున్న ఆర్థిక సహాయం, పునరావాస చర్యలను ముఖ్యమంత్రి సమీక్షించారు. కేసుల విచారణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక న్యాయస్థానాలు, మెట్రోల్ కోర్టుల పనితీరుతో పాటు చట్టంపై చేపడుతున్న అవగాహన కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. తెలంగాణఆంధ్రప్రదేశ్ లో 2013 ఫిబ్రవరి 11న అప్పటి ముఖ్యమంత్రి అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి అధ్యక్షతన రాష్ట్ర స్థాయి ఉన్నత నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరగడం ఇదే తొలిసారి. ఈ సమావేశంలో సీఎంతో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, కడియం కావ్య, ఎమ్మెల్యేలు తోట లక్ష్మికాంతరావు, మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, మందుల సామేల్, మట్టా రాగమయి, వెడ్మ బొజ్జు, మురళీ నాయక్, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ బాబు, ఎస్సీ కమిషన్ సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో క్రమంగా ఐదేళ్లలో ఎస్సీ ఎస్టీలపై అట్రాసిటీ కేసులు తగ్గుముఖం పట్టాయని అధికారులు వివరించారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో, ప్రధానంగా 73 గ్రామాల్లో ఎక్కువ కేసులు నమోదవుతున్నాయని నివేదించారు. అక్కడ పోలీసు విభాగం ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన అవసరముందని తెలిపారు. జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీల మీటింగ్ లు క్రమం తప్పకుండా జరిగేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం కింద బాధితులకు చెల్లించాల్సిన నష్ట పరిహారాన్ని వెంటనే చెల్లించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. బడ్జెట్ కేటాయింపులతో ముడిపెట్టకుండా గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులు విడుదల చేయాలన్నారు. అట్రాసిటీ ఘటనల్లో బాధితుల పట్ల ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందించాలని, వారికి సకాలంలో నష్టపరిహారం, సహాయం, పునరావాసం అందేలా చూడాలని స్పష్టం చేశారు. ఇటీవల షాబాద్ హత్యల కేసు, తుక్కుగూడలో సర్వపై అత్యాచారం కేసులను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించి, బాధిత్ కుటుంబాలకు సత్వర న్యాయం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. దళితులు, గిరిజనులు, ఆదివాసీలకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ప్రతి ప్రభుత్వ పథకం, కార్యక్రమంలో వారికి తగినంత ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. దళితులు, గిరిజనులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటినుండో సొంత బిడ్డల్లా ఆదరించిందని, అందుకే పల్లెపల్లెనా ఇప్పటికీ ఇందిరమ్మను తలుచుకుంటున్నారని చెప్పారు. పేదలకు 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములకు పట్టాలు అందించిన ఘనత మాజీ ప్రధాని ఇందిరాగాంధీదని గుర్తుచేశారు. ఇందిరాగాంధీ స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలో ఎస్సీ జనాభా దాదాపు 16 శాతం ఉంటే.. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో 31 శాతం మంది లబ్ధిదారులు ఎస్సీలే ఉన్నారన్నారు. ఎస్టీల జనాభా 10 శాతం ఉంటే, వారికి 17 శాతం ఇండ్లను మంజూరు చేశామని వివరించారు. అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణలో 3.48 కోట్ల మందికి నస్యబియ్యం పంపిణీ చేస్తున్నామని, దీనివల్ల దళితులు, గిరిజనులు, ఆదివాసీలు సహా పేద కుటుంబాలకు నాణ్యమైన భోజనం అందుతోందన్నారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీల అవసరాలను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తోందన్నారు. చదువు ఒక్కటే జీవితాలను మారుస్తుందని.. విద్యతోనే సమాజంలో అసమానతలు, అణచివేత రుగ్మతలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పిల్లలను చదువుతో పాటు క్రీడలవైపు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రభుత్వం మీది. మీ సంక్షేమం, అభివృద్ధి కోసమే పనిచేస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

రిమ్స్ ఘటనకు సీఎం రేవంత్‌దే బాధ్యత

హైదరాబాద్,
అదిలాబాద్ జిల్లా రిమ్స్ హాస్పిటల్‌లో కరెంట్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో ముగ్గురు చిన్నారులు మృతి చెందడం అత్యంత బాధాకరంమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ దుర్ఘటనలో ఇంకా 23 మంది పసిపిల్లలు గాయపడిన నేపథ్యంలో వెంటనే మెరుగైన చికిత్స అందించి వారి ప్రాణాలు కాపాడాలన్నారు. కాంగ్రెస్ సర్కారు ఘోర వైఫల్యం వల్లే ఇంత పెద్ద ప్రమాదం జరిగి, అభంశుభం తెలియని పిల్లలు అన్యాయంగా బలైపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటినుంచి ప్రభుత్వ వైద్య రంగాన్ని పూర్తిగా విధ్వంసం చేసిన సీఎం రేవంత్ రెడ్డే ఈ సంఘటనకు పూర్తి బాధ్యత వహించాలన్నారు.రిమ్స్ హాస్పిటల్‌లో నెలకొన్న దుస్థితులపై అనేకసార్లు బీఆర్ఎస్ జిల్లా నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించినా మొద్దునిద్ర పోయిన రేవంత్ సర్కారులో కనీస చలనం కనిపించలేదు. అత్యంత పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సిన పిల్లల వార్డులో ప్రభుత్వ పర్యవేక్షణ పూర్తిగా లోపించడం, కనీస నిర్వహణ లేకపోవడం వల్లే ఈ దురదృష్టకర సంఘటన చోటుచేసుకుందన్నారు. ఆదిలాబాద్ రిమ్స్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ దవాఖానల్లోని పిల్లల వార్డులు, ఐసీయూలను నిపుణులతో తనిఖీ చేయించి ఇలాంటి సంఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రేవంత్ సర్కారు చేతకానితనం వల్ల తమ పసిపిల్లలను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న బాధిత కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఏపీలో రైతుల కేరింతలు.. తెలంగాణలో ఆక్రందనలు

ప్రశ్నించేందుకు నేను క్షేత్ర స్థాయి పర్యటనలకు వెళితే పోలీసులు అడ్డుకున్నారని మండిపడ్డారు. రాష్ట్ర విభజన సందర్భంగా 1600 మెగావాట్ల విద్యుత్ ఎన్.టి.పి.సి ద్వారా ఇస్తామని చెప్పారు. మేము తొలివిడతగా ఎన్టీపీసీ 800 మెగావాట్ల కేంద్రాన్ని స్థాపించేలా చర్యలు తీసుకుని పవర్ తీసుకున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం వద్దు అని ఎందుకు ఖర్చు లేని పనికి ఎందుకు నో చెబుతోంది. మన దగ్గర తయారు అయ్యే సింగరేణి ఉత్పత్తి విద్యుత్ వద్దు అని రాజస్తాన్ ప్రభుత్వంతో పీపీఏ కుదుర్చుకున్నారు. రాజస్తాన్‌కు కరెంటు ఇవ్వాల్సిన అవసరం ఏముంది..? అని ప్రశ్నించారు.
ఏపీ సీఎం శ్రీశైలం నీళ్లు కుప్పంకు తీసుకువెళ్లారు..
రైతుల పంటలు ఎండబెట్టి ఉసురుబోసుకుంటున్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన విద్యుత్ ఉత్పత్తిలో 3వ వంతు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు హరీశ్ రావు. రైతులకు 7 నుంచి 8 గంటలు కరెంటు ఇవ్వడం లేదు. థర్మల్ పవర్ స్టేషన్ లో 45 రోజులు బొగ్గు నిల్వలు ఉండాలి.. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు శ్రీశైలం నీళ్ల బేసిన్ కు సంబంధం లేని కుప్పంకు తీసుకువెళ్లారు.
రేవంత్ రెడ్డి చేతకానితనాన్ని ఎల్ నినో మీద పెడుతున్నారు. ఏపీ సీఎం శ్రీశైలం నుంచి 700 కిలోమీటర్లు కృష్ణా నదీ జలాలు తీసుకువెళ్తున్నారు. బేసిన్ కాని బేసిన్ కు చంద్రబాబు నీళ్లు తీసుకెళ్తున్నారు. బేసిన్ లోనే ఉన్న ప్రాజెక్టులకు రేవంత్ రెడ్డి నీళ్లు తీసుకెళ్లడం లేదు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం స్వంత జిల్లా పంటలను ఎండబెడుతున్నారు. ఏపీలో రైతుల కేరింతలు కొడుతుంటే.. తెలంగాణలో రైతుల ఆక్రందనలు వినబడుతున్నాయన్నారు. గులాబీ చొక్కాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని పొంగులేటి అన్నారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రి సీతక్క తల్లిదండ్రులకు పోడు పట్టాలు ఇచ్చామని హరీశ్ రావు గుర్తు చేశారు.. బీఆర్ఎస్ ఒత్తిడి తెస్తే మంత్రులు కర్ణాటక వెళ్తున్నారన్నారు.

ఆరోగ్య లక్ష్మి భోజనం తీసుకోవాలి

-సూపర్ వైబర్ ' డి. చిట్టెమ్మ





దేవరకొండ సెప్టెంబర్ 22(మహా ప్రభ)
దేవరకొండ మండలశీ అచ్చమ్మ కుంట తండా గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రం నందు పోషణ మాసం ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేనావత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని అంగన్వాడి కేంద్రంలో అందించే ఆరోగ్య లక్ష్మి భోజనమునకు అర్హులైన వాళ్ళు వినియోగించుకోవాలని తెలియపరిచారు , సంబంధిత సూపర్వైజర్ డి చిట్టెమ్మ మాట్లాడుతూ చిరు, సిరి ధాన్యాలలో గల పోషక విలువల గురించి గ్రామాలలో లభించే మునగా, కరేపాకు, ఆకుకూరలు, కూరగాయల లో ఉండే పోషక విలువల గురించి అవగాహన కల్పించారు , అంగన్వాడి కేంద్రంలో అందించే అనుబంధ ఆహారం, తక్కువ బరువుతో ఉన్న పిల్లలకి బాలామృతం ప్లేస్ అందించడం జరుగుతుందని తెలియపరిచారు... ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లక్ష్మి, తల్లులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

దేవరకొండ పట్టణంలోని 10వ వార్డులో రూ.58 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రారంభించారు.



దేవరకొండ సెప్టెంబర్ 22(మహా ప్రభ)
అనంతరం 10వ వార్డులోని వివిధ కాలనీల్లో పర్యటించి స్థానికులతో మాట్లాడారు. ఏయే ప్రాంతాల్లో సీసీ రోడ్లు అవసరమున్నాయి, ఎక్కడ డ్రైనేజీ సమస్యలు ఉన్నాయి అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తాం. 10వ వార్డులో ఇంకా అవసరమైన సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను గుర్తించి అధికారులతో మాట్లాడి పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటాం. ప్రజలకు ఇబ్బంది కలిగించే సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తాం"అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

రూ.23,485 విలువైన సూక్ష్మసేద్య పరికరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ, సెప్టెంబర్ 22:(మహాప్రభ)
రైతుల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మంగళవారం దేవరకొండలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. దేవరకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద డిండి మండలం ఎర్రారం, దేవరకొండ మండలం కాసారం గ్రామాలకు చెందిన రైతులకు రూ.23,485 విలువైన సూక్ష్మసేద్య పరికరాలు (స్ప్రింక్లర్లు) ఎమ్మెల్యే బాలు నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు తక్కువ నీటితో మెరుగైన పంట దిగుబడులు సాధించేందుకు సూక్ష్మసేద్య పద్ధతులు ఉపయోగపడతాయని అన్నారు. రైతులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను పాటించాలని సూచించారు. తెలంగాణలో సూక్ష్మసేద్య పథకంలో స్ప్రింక్లర్లు సహా వివిధ మైక్రో ఇరిగేషన్ విధానాలు అమలులో ఉన్నాయని రాష్ట్ర ఉద్యానశాఖ వివరించారు

గణనాథుడి లడ్డూకు లక్షా ఇరవై వేలు!

-రూ.1,21,116కు లడ్డూను దక్కించుకున్న గుద్దేటి మంజులా రాణి
-దేవరకద్ర వాసవీమాత గణేశ్ ఉత్సవాల్లో ఉత్కంఠగా సాగిన వేలంపాట





దేవరకద్ర సెప్టెంబర్ 22 మహాప్రభ
దేవరకద్ర: గణేశ్ ఉత్సవాల సందర్భంగా దేవరకద్రలో నిర్వహించిన లడ్డూ వేలంపాట భక్తుల్లో ఆసక్తిని రేకెత్తించింది. పట్టణంలోని వాసవీమాత గణేశ్ ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన వేలంలో లడ్డూకు పోటాపోటీగా ధరలు పలికాయి. చివరకు రూ.1,21,116కు గుద్దేటి మంజులా రాణి లడ్డూను సొంతం చేసుకున్నారు. వినాయకుడికి సమర్పించిన లడ్డూను ప్రసాదంగా భావించే భక్తులు దానిని దక్కించుకునేందుకు ఉత్సాహంగా వేలంలో పాల్గొన్నారు. వేలం ప్రారంభమైన అనంతరం ఒక్కోసారి ధర పెరుగుతూ ఉత్కంఠ నెలకొంది. చివరికి గుద్దేటి మంజులా రాణి అత్యధికంగా రూ.1,21,116 ధర పలికి లడ్డూను దక్కించుకున్నారు. లడ్డూ వేలం ముగిసిన అనంతరం నిర్వాహకులు ఆమెను అభినందించారు. గణనాథుడి ఆశీస్సులు తమ కుటుంబంపై ఉండాలని ఆకాంక్షిస్తూ లడ్డూను దక్కించుకున్నట్లు ఆమె తెలిపారు. వాసవీమాత గణేశ్ ఉత్సవాల్లో భాగంగా జరిగిన ఈ వేలం కార్యక్రమం దేవరకద్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. లడ్డూ వేలంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొనడంతో ఉత్సవ ప్రాంగణంలో సందడి నెలకొంది.

ఎల్లారెడ్డిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

-లబ్ధిదారులకు కార్డులు అందజేసిన చైర్మన్ పద్మ శ్రీకాంత్



ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 22, (మహాప్రభ):
ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, రెవెన్యూ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పద్మ శ్రీకాంత్ మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా, పారదర్శకంగా అందించడంలో రేషన్ కార్డు కీలకమన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు తక్కువ ధరలకు నిత్యావసర సరుకులు అందించడంతో పాటు, వివిధ సంక్షేమ పథకాల అర్హత నిర్ధారణలో రేషన్ కార్డు ముఖ్యమైన ఆధారంగా ఉంటుందని తెలిపారు.

డిజిటల్ విధానంతో మరింత పారదర్శకత స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా కుటుంబ సభ్యుల వివరాలు, చిరునామా, కార్డు సంబంధిత సమాచారాన్ని డిజిటల్ విధానంలో అనుసంధానం చేయడం వల్ల రికార్డుల నిర్వహణ మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు. అర్హులైన కుటుంబాలను గుర్తించడం, రేషన్ పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం, నకిలీ లేదా అనర్హమైన కార్డులను గుర్తించడం వంటి అంశాల్లో డిజిటల్ వ్యవస్థ ఉపయోగపడుతుందని అన్నారు.
ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ప్రజలకు ఆధునిక సేవలు అందించేందుకు స్మార్ట్ రేషన్ కార్డుల విధానం ఉపయోగపడుతుందని చైర్మన్ తెలిపారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలు చేరేలా ఈ విధానం దోహదపడుతుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె. జగ్జీవన్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మత్తమల ప్రశాంత్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఎల్లారెడ్డి రెవెన్యూ ఆర్ఐ భారత్, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.ం

ఎన్నికల హామీల మేరకు ఎల్లారెడ్డి వార్డుల్లో అభివృద్ధి పనులు

-7వ వార్డులో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్..
-10వ వార్డులో రూ.2 లక్షలతో మదర్సా షెడ్



ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 22, (మహాప్రభ):
ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో ఎస్‌డీఎఫ్ నిధులతో పలు అభివృద్ధి పనులకు మంగళవారం శ్రీకారం చుట్టారు. మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ఆధ్వర్యంలో పనులను ప్రారంభించారు.
7వ వార్డులోని ముదిరాజ్ సంఘం వద్ద రూ.5 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, అలాగే ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అదేవిధంగా 10వ వార్డులోని మదర్సా వద్ద షెడ్ నిర్మాణానికి రూ.2 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో పనులు ప్రారంభించారు.
మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఆయా వార్డుల ప్రజలకు ఇచ్చిన హామీలను ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి ఎస్‌డీఎఫ్ నిధులు మంజూరు చేయించారని మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ తెలిపారు. ఎమ్మెల్యే సూచనల మేరకు అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు పేర్కొన్నారు.
వార్డుల అభివృద్ధికి ప్రాధాన్యం
ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణంతో 7వ వార్డులో రాకపోకలకు మెరుగైన సౌకర్యం కలగడంతో పాటు, కమ్యూనిటీ హాల్ ద్వారా ముదిరాజ్ సంఘం కార్యక్రమాలకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.
10వ వార్డులో మదర్సా వద్ద షెడ్ నిర్మాణం పూర్తయితే విద్యార్థులు, స్థానికులకు మరింత సౌకర్యం కలుగుతుందని తెలిపారు.
పనులు ప్రారంభం కావడంతో స్థానిక ప్రజలు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్‌కు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె. జగ్జీవన్, వైస్ చైర్మన్ మత్తమాల భాగ్యవతి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి





-ఎస్ఎఫ్ఐ: వెంకటేష్

దేవరకొండ సెప్టెంబర్ 22(మహాప్రభ)
దేవరకొండ :ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీసు ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి డి టి కి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయకుండా విద్య ఏ విధంగా ముందుకు సాగుతుందని అన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలలో ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ కూడా ఇంతవరకు రెండు జతల యూనిఫామ్స్ ఇయ్యలేదని అదేవిధంగా తెలంగాణ రశ్మీ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న స్కూల్ బ్యాగ్స్ రాలేదన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ విద్య రంగ సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారన్నారు.విద్య సంస్థలు ప్రారంభం కాక ముందే నుంచే దేవరకొండ డివిజన్ లో ఉన్నటువంటి ప్రైవేట్, కార్పొరేటు పాఠశాలలు జూనియర్ కళాశాలలో పాఠ్యపుస్తకాలు యూనిఫార్మ్ అమ్ముతున్న కూడా విద్యాశాఖ అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం పేద విద్యార్థుల పక్షణ ఉందా లేదా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల పక్షాళన ఉందా అని ఒక్కసారి ఆలోచించుకోవాలని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేవన్నారు త్రాగునీరు టాయిలెట్స్ మరుగుదొడ్లు స్పోర్ట్స్ కిట్స్ కంప్యూటర్స్ ల్యాబ్స్ గ్రౌండ్స్ తరగతుల గదులలో ఫ్యాన్స్ లైట్స్ సరైన టీచర్స్ లేకపోవడం ఇంకా ఎన్నో సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫార్మ్ స్కూల్ బెల్ట్ స్కూల్ బ్యాగ్స్ త్వరగా అందించలన్నారు అలాగే వారి యొక్క మౌలిక సదుపాయాల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు లేదంటే నల్గొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని అలాగే జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఓ కార్యాలయాన్ని విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ముట్టడిస్తామని రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహిస్తామని సందర్భంగా వారు కాంగ్రెస్ ప్రభుత్వన్నీ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కుంటి గుర్ల నాగరాజు పులిజాల శివ పర్వతం మణికంఠ, మన్విత్ మౌనిక, అశ్విని, అనూష,అఖిల, అనురాధ, గీతాంజలి యశ్విత, సీత, శివానే,నాగశ్రీ, కీర్తన అంజలి తదితరులు పాల్గొన్నారు

గాంధీ విగ్రహాన్ని అవమానించిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

-ఆర్యవైశ్య సంఘం తూప్రాన్ అధ్యక్షుడు కోపూరు శ్రీనివాస్ గుప్త డిమాండ్
-నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి.. లేకుంటే ఉద్యమాలు ఉధృతం చేస్తాం



తూప్రాన్, సెప్టెంబర్ 22,(మహాప్రభ)
మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని కించపరిచే విధంగా వ్యవహరించిన వారిని వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని తూప్రాన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కోపూరు శ్రీనివాస్ గుప్త డిమాండ్ చేశారు. మెదక్‌లోని రాందాస్ చౌరస్తాలో గల గాంధీ విగ్రహానికి పేడ రాసి, తలపై చెప్పులు పెట్టిన ఘటనను తూప్రాన్ ఆర్యవైశ్య సంఘం తీవ్రంగా ఖండించింది. గాంధీ వంటి మహానేత విగ్రహాల పట్ల ఇలాంటి అవమానకర చర్యలను సహించబోమని స్పష్టం చేశారు. పోలీసులు తక్షణమే చర్యలు తీసుకొని పక్షంలో జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.భారతదేశానికి శాంతియుత ఉద్యమాల ద్వారా స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని అవమానించడం దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్యగా సంఘం పేర్కొంది. ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి, బాధ్యులను గుర్తించి అరెస్టు చేయాలని, నిందితులకు కఠిన శిక్ష పడేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోపూరు శ్రీనివాస్ గుప్త కోరారు.

జూరాల ఆయకట్టు రైతులు అధైర్యపడొద్దు.

-ఒక్క ఎకరం పంట కూడా ఎండిపోకుండా చర్యలు!!

-కర్ణాటక బయలుదేరనున్న మంత్రులు, ఎమ్మెల్యేల బృందం!!

వనపర్తి సెప్టెంబర్ 22 (మహాప్రభ)
జూరాల ప్రాజెక్టు ఆయకట్టు కింద సాగు చేస్తున్న రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఒక్క ఎకరం భూమి కూడా ఎండిపోకుండా ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలిపారు. ప్రస్తుత పంటలకు సాగునీరు అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ అంశంపై రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇప్పటికే కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కి లేఖ రాసి, తెలంగాణలోని జూరాల, భీమా, నెట్టెంపాడు, మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల పరిధిలోని పంటలను కాపాడేందుకు రోజుకు 5,000 క్యూసెక్కుల చొప్పున 15 రోజుల పాటు కృష్ణా నీటిని నియంత్రితంగా విడుదల చేయాలని కోరినట్లు ఎమ్మెల్యేతెలిపారు. ఈ నాలుగు సాగునీటి పథకాల ద్వారా తెలంగాణలో సుమారు 4 లక్షల ఎకరాల



ఆయకట్టు కృష్ణా జలాలపై ఆధారపడి ఉందని మంత్రి తన లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం పంటలకు కీలకమైన దశ కావడంతో సకాలంలో నీరు అందించడం అత్యంత అవసరమని, అందుబాటులో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అదే సమయంలో జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి కర్ణాటక ముఖ్యమంత్రిని కలిసి తెలంగాణ రైతుల సాగునీటి అవసరాలను వివరించేందుకు చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

కర్ణాటక బయలుదేరనున్న మంత్రులు ఎమ్మెల్యేల బృందం
సాగునీటి విడుదలపై కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ని కలిసేందుకు తెలంగాణ రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు వాకిటి శ్రీహరి , ఎమ్మెల్యేలు లు మేఘారెడ్డి, మధుసూదన్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బృందం ఈరోజు హైదరాబాద్ నుంచి సాయంత్రం 5 గంటలకు బయలుదేరి రాత్రి 8 గంటలకు కర్ణాటక ముఖ్యమంత్రి తో ప్రత్యేకంగా సమావేశం కానున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు దీంతో సాగునీటి సమస్య పరిష్కారానికి రాత్రి లేదా రేపు పొద్దున నువ్వు అన్నదాతలందరికి శుభవార్త అందనిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు "రైతులు ఎలాంటి అధైర్యానికి గురికావద్దు. పంటలు చేతికొచ్చే వరకు ప్రభుత్వం అందుబాటులో ఉన్న అన్ని మార్గాల్లో సాగునీటిని సమకూర్చేందుకు కృషి చేస్తోందనీ జూరాల ఆయకట్టు కింద ఒక్క ఎకరం కూడా ఎండిపోకుండా చూడటమే ప్రభుత్వ మా ప్రధాన లక్ష్యం" అని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు.

10వ "వార్డులోని అయ్యప్ప గుడిలో కొలువైన వినాయకుడిని ఎమ్మెల్యే బాలు నాయక్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



దేవరకొండ సెప్టెంబర్ 22(మహాప్రభ)
మంగళవారం జరగనున్న వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని కొండభీమనపల్లి చెరువు వద్ద పార్కింగ్, నిమజ్జన స్థలం, రహదారులు, విద్యుత్ దీపాల ఏర్పాట్లను ఎమ్మెల్యే బాలు నాయక్ పరిశీలించారు. దేవరకొండ మున్సిపల్, రెవెన్యూ అధికారులతో కలిసి ప్రాంతాన్ని సందర్శించిన ఎమ్మెల్యే.. నిమజ్జనానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పార్కింగ్ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని, నిమజ్జన ప్రదేశంలో అవసరమైన లైటింగ్, రోడ్డు సౌకర్యాలు కల్పించాలని, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. "వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి. ప్రజల సౌకర్యం, భద్రత విషయంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలి"అని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. రైతు సంక్షేమం నుంచి పట్టణ మౌలిక వసతుల వరకు ప్రజలకు అవసరమైన పనులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

కొత్తపల్లి లో కొలువైన గణనాథుని దర్శించుకున్న రమేష్ నాయక్.



దేవరకొండ డివిజన్ సెప్టెంబర్ 22 (మహాప్రభ)
నేరడగొమ్మ మండలం కొత్తపల్లి లో కొలువైన. గణనాథుని దర్శించుకుని ప్రత్యేక.పూజాకార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు.వడ్త్య రమేష్ నాయక్. గణనాథుని ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. బిఆర్ఎస్
దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్త్య రమేష్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ.మండలం మాజీ అధ్యక్షులులోకసాని తిరుపతయ్య,పుల్ సింగ్ నరసింహ, కృష్ణయ్య, గన్నయ్య, యాదగిరి, ఇద్దయ్యగౌడ్,కోటయ్య ,వార్డు.సభ్యులుఇద్దయ్య ,కృష్ణ ,అంజి ,రమేష్ ,అనిల్, వినోద్, ఉత్సవ కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

జాలేనరసింహ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ అమ్మానాన్నల జ్ఞాపకార్థంతో హైదరాబాద్ బాలాపూర్ లో అన్నదాన కార్యక్రమం.



దేవరకొండ డివిజన్ సెప్టెంబర్ 22 (మహాప్రభ)
దేవరకొండ హైదరాబాద్ బాలాపూరలోమంగళవారం రోజున మధ్యాహ్నం 2: గంటలకు శ్రీమతి ఉ శ్రీ క్రీ,శే జాలే అండాలమ్మ.వెంకట్ రెడ్డిగార్ల జ్ఞాపర్థకంగా వారి కుమారులు.జాలే బ్రదర్స్ జాలే నరసింహారెడ్డి.
పిఎసిఎస్.జాలేతిలక్ రెడ్డి. జెపి, ప్రిన్స్ ఎండి ఆర్థిక సహాయంతో హైదరాబాద్ లోని సర్వే నెంబర్ 119 లెనిన్ నగర్ బాలాపూర్ డబుల్ బెడ్ రూం ఇండ్లల్లో కొలువుదీరిన వినాయక మండపం వద్ద మహా అన్నదానం నిర్వహించబడుతుంది ఈ కార్యక్రమానికి ముఖ అతిథిగ జాలే నరసింహారెడ్డి పిఎసిఎస్ చైర్మన్ విచ్చేస్తున్నారు కావున ఇదే ఆహ్వానంగా భావించి అందుబాటులో ఉన్న ప్రతి ఒక్కరూ పాల్గొనాలే అన్నారు.

తెలంగాణ పంచాయతీ రాజ్ సర్పంచుల సంఘం నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా చింతలపూడి భాస్కర్ రెడ్డి.

దేవరకొండ డివిజన్ సెప్టెంబర్ 22 (మహాప్రభ)
నల్గొండ జిల్లా దేవరకొండ డిండి మండలం పరిధిలో శాంతిగూడెం.గ్రామపంచాయతీతెలంగాణఛాంబర్ఆధ్వర్యం లో. జరిగిన నల్గొండ జిల్లా సర్పంచుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా డిండిమండలం. శాంతిగూడెం గ్రామ పంచాయతీ కి చెందిన సర్పంచ్ చింతలపూడి భాస్కర్ రెడ్డి ని ఎన్నుకున్నారు.ఈ ఎన్నికకు సంబందించిన నియామక పత్రాన్ని తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు.చింపులసత్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.
ఈ.సందర్భంగాచింపులపూడి భాస్కరరెడ్డిమాట్లాడుతూ నాకు.అప్పజెప్పినబాధ్యతలను,సర్పంచుల హక్కుల సాధన ,సమస్యల.పరిష్కారానికి.కృషిచేస్తానిఅవకాశం ఇచ్చిన పంచాయతీ రాజ్ ఛాంబర్ వారికి, దేవరకొండ మీూా బాలు నాయక్ జిల్లా సర్పంచులకు మరీ ముఖ్యంగా నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు



జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న చనగాని వెంకటేశ్వర్లు గౌడ్ ఎంపిక



దేవరకొండ డివిజన్. సెప్టెంబర్ 22 (మహా ప్రభ)
దేవరకొండ: పట్టణానికి చెందిన.ప్రభుత్వ ఉపాధ్యాయుడు.చనగాని వెంకటేశ్వర్లు గౌడ్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. విద్యారంగంలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశారు.నల్గొండ జిల్లాలో నిర్వహించిన అవార్డు,ప్రదానోత్సవకార్యక్రమంలో మంత్రికోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరియు నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్. జిల్లా విద్యాధికారి. సుశీల్ రావు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్. చేతుల మీదుగా చనగాని వెంకటేశ్వర్లు గౌడ్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, వారి విద్యాభివృద్ధికి చేస్తున్న కృషికి పురస్కారం గుర్తింపుగా నిలిచింది. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు,విద్యార్థులు, విద్యాభిమానులు, స్థానికులు చనగాని వెంకటేశ్వర్లు గౌడ్‌ను అభినందించారు.

ప్రధానినరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా నిరుపేద మహిళకు ఆర్థిక సహాయం,నిత్యావసరాలు పంపిణీ



మెదక్ జిల్లా -22సెప్టెంబర్ (మహాప్రభ).
ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా బాధితురాలికి ఆర్థిక సహాయం,బియ్యం,నిత్యావసరాలను పంపిణీ చేసినట్లు మెదక్ జిల్లా, హవేలీ ఘనపూర్ మండలం బ్యాతోల్ కు చెందిన ప్రముఖ సంఘ సేవకులు,బీజేపీ నాయకులు పిప్పిరి రవీందర్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర జన్మదినం సందర్భంగా ప్రతీ ఒక్కరూ నెల రోజుల పాటు పార్టీలకు అతీతంగా పేద వారికి సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు.అందరి ఆశీస్సులు,మన్ననలతో ప్రధాని నరేంద్ర మోదీ వంద సంవత్సరాల పాటు భగవంతుడు ఆయనకు ఆయుస్సును ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే మెదక్ జిల్లా, చిన్నశంకరంపేట మండల పరిధిలోని దరిపల్లి గ్రామానికి చెందిన ఓ నిరుపేద మహిళ అనారోగ్యంతో మృతి చెందింది.మరణించిన మహిళ కడు పేదరికంలో కొట్టుమిట్టాడుతున్న విషయాన్ని గమనించి మంగళవారం రోజు దరిపల్లి గ్రామ సర్పంచ్ కు ఫోన్ ద్వారా సమాచారం అందించి మెదక్ జిల్లా సత్యసాయి సేవా సమితి మాజీ కన్వీనర్ వెంకట్ గౌడ్ తో కలిసి బాధిత మహిళకు నెలకు సరిపడా కిరాణా సామాగ్రి,పిల్లలకు బట్టలు అమ్మాయికి చీర రూ.4000/- ఆర్థిక సహాయం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. బాధిత మహిళకు మరింత సహాయం అందజేయాలని తమ మిత్ర బృందంకు తెలిపినట్లు ఆయన వెల్లడించారు.

బోర్ పాయింట్‌లో సమృద్ధిగా నీరు.. రైతు కుటుంబంలో ఆనందం

తిరుపతి నాయక్‌ను ఘనంగా సన్మానించిన రైతు పర్వతార్ జగదీశ్వర్ రెడ్డి



దేవరకద్ర నియోజకవర్గం సెప్టెంబర్ 22 మహాప్రభ
చిన్నచింతకుంట: మండలంలోని గోపియ నాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని గాల జములు నాయక్ తండాకు చెందిన తిరుపతి నాయక్ (చందు నాయక్ కుమారుడు) చూపించిన బోర్ పాయింట్‌లో సమృద్ధిగా నీరు లభించింది. దీంతో స్థానిక రైతులు, గ్రామస్థుల్లో ఆనందం వ్యక్తమైంది.
ఈ శుభసందర్భంగా రైతు పర్వతార్ జగదీశ్వర్ రెడ్డి తిరుమల తిరుపతి శ్రీహరిని దర్శించుకుని, అక్కడి నుంచి తీసుకొచ్చిన పవిత్రమైన లడ్డూ ప్రసాదంతో తిరుపతి నాయక్‌ను ఘనంగా సన్మానించారు. బోర్ పాయింట్‌లో నీరు లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, భగవంతుడి ఆశీస్సులతో గ్రామంలో వ్యవసాయం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాయప్ప, సీతయ్య నాయక్, బోజ్జ నాయక్, కిషన్ నాయక్, దేవుజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో బోర్ పాయింట్ ద్వారా సమృద్ధిగా నీరు లభించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

దేవరకొండ పట్టణంలో హనుమాన్ నగర్ కి చెందినణ కృష్ణమ చారి మృతి చాలబాధాకరం.



దేవరకొండ డివిజన్ సెప్టెంబర్ 22 (మహాప్రభ)
దేవరకొండ పట్టణం లో హనుమాన్ నగర్ కి చెందిన ణ.కృష్ణమచారి.మృతిచెందిన వార్త తెలుసుకున్న స్థానికంగా.నివాళ్లర్పించారు .అనంతరం వారి కుటుంబ సబ్యులకు పరామర్శించి మనో ధైర్యాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న. కౌన్సిలర్ ముత్యాల రవికుమార్ యాదవ్ కౌన్సిలర్ హనుమంత్ సాయి చందు గౌడ్. పులిపాటి సన్నీ. శ్రీనివాస్ చారి .విఠలాచారి గారు, కృష్ణ చారి .గుండాల వెంకట్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

విశేషా పూజలు .. అన్నప్రసాద వితరణ



పాపన్నపేట, సెప్టెంబర్ 22(మహాప్రభ)
సంస్థాన్ పాపన్నపేటలో శ్రీ దుర్గా భవాని యూత్ ఆధ్వర్యంలో వినాయకుడి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా తీర్చిదీద్దిన మండపంలో కొలువు దీరిన బొజ్జ గణపయ్యకు అర్చకులు విశేష పూజలు చేశారు. మంగళవారం దాత వెంకటలక్ష్మి దుర్గాగౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామి కీ తమ మొక్కులు చెల్లించారు. యూత్ సభ్యులు..నరేష్,వంశీ,లడ్డు,అభిషేక్,అభిలాష్,సంతోష్,నిఖిల్,సాగర్,తరుణ్ తదితరులు ఉన్నారు.

గణనాథుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి.

-మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి.
-గణనాథునికి పూజలు.. భక్తులకు అన్నదానం.



మెదక్ జిల్లా -22సెప్టెంబర్ (మహాప్రభ).
గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మ దేవేందర్ రెడ్డి ఆకాంక్షించారు. మెదక్ పట్టణంలోని జమ్మికుంట సూర్య గణేష్ మండలి, వెంకటేశ్వర కాలనీలో ప్రతిష్ఠించిన గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలతో కలిసి కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. గణేష్ మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. భక్తులకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం గణేష్ మండలి సభ్యులు పద్మదేవేందర్ రెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు,న్యాయవాది జీవన్‌రావు, కౌన్సిలర్లు దీపక్ కుమార్, జుబెర్ అహ్మద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా. నరేందర్,నాయకులు గడ్డమీద కృష్ణ గౌడ్,లింగారెడ్డి,మాయ మల్లేశం,కిష్టయ్య,సాయి,గణేష్ మండలి సభ్యులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐ ఎస్ఎఫ్ 20వ జిల్లా మహాసభలు.

-మద్యంకు ఉన్న ప్రత్యేక మంత్రి విద్యకు ఎందుకు లేడు?
-1000 రోజుల పాలనలో విద్యరంగానికి ఇచ్చిన హామీల అమలు ఏది?
-విద్యారంగాన్ని విస్మరిస్తే ప్రభుత్వ పతనం తప్పదు
-ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి.



మెదక్ జిల్లా -22సెప్టెంబర్ (మహాప్రభ).
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యార్థులకు ల్యాప్ టాప్ లు, ఎలక్ట్రిక్ స్కూటీలు, బడ్జెట్లో 15% నిధులు ఇస్తామని, పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మొత్తం విడుదల చేస్తామని చెప్పి ఇప్పటికి విడుదల చేయకుండా వి ద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని, కమిషన్ల కోసమే ఫీజు బకాయిలు ఇవ్వకుండా ఆపుతున్నారని, ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు పైసలు కట్టి మరీ సర్టిఫికెట్లు తీసుకుంటున్నారని , ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే ఇవ్వకపోతే రేవంత్ రెడ్డి కి పతనం తప్పదని, స్కిల్ యూనివర్సిటీలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను విలీనం చేయడం ద్వారా సాంకేతిక విద్య నిర్వీర్యం అవుతుందని, రేవంత్ రెడ్డి పాలిటెక్నిక్ కళాశాలల భవనాలను, స్థలాలను ప్రైవేట్ పరం చేసే కుట్ర చేస్తున్నాడని,1000 రోజుల పాలనలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా ఇప్పటికి అమలు చేయలేదని, 1000 రోజుల పాలనలో సీఎం రేవంత్ రెడ్డి ఒక్కరోజు కూడా మెదక్ కి వచ్చి విద్యారంగం పై సమీక్ష చేయలేదని,మెదక్ జిల్లా కేంద్రంగా ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని,రాష్ట్రంలో మద్యానికి ఉన్న మంత్రి విద్యాశాఖ కి ఎందుకు లేడని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు
అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ మెదక్ జిల్లా 20వ మహాసభ జిల్లా అధ్యక్షుడు ఆషాడపు రాజు ఆధ్యక్షతన టీఎన్జీవో భవన్ లో జరిగింది. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారరు. ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తన వద్ద విద్యాశాఖ పెట్టుకోని విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్ట పట్టిస్తున్నాడని, ఉమ్మడి మెదక్ జిల్లా విద్యార్థులు ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ కి వెళ్ళే పరిస్థితి ఉందని విద్యార్థులకు స్థానికంగా ప్రభుత్వ యూనివర్సిటీ లేకపోవడం మూలంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,
ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని నేడు సీఎం రేవంత్ రెడ్డి నిర్వీర్యం చేస్తూ గత మూడు సంవత్సరాల నుండి ఫీజు బకాయిలు పెండింగ్ లో ఉండటం వల్ల విద్యా సంవత్సరం పూర్తయిన విద్యార్థులు కళాశాలలకు ఫీజులు కట్టి మరి సర్టిఫికెట్లు తెచ్చుకుంటున్నారని, ప్రభుత్వం చదువులకు నిధులు ఇవ్వకపోతే విద్యార్థులు ఉన్నత చదువులు చదివేది ఎట్లని? రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో పాలిటెక్నిక్ విద్యను ప్రైవేటుపరం చేయాలని కుట్ర చేస్తుందని, శక్తి పాలసీని వెంటనే వెనక్కి తీసుకోవాలని, పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయవద్దని, జీవో నెంబర్ 97 రద్దు చేయాలని, ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను అభివృద్ధి చేయాలి కానీ ఇలా స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడం ద్వారా పాలిటెక్నిక్ విద్య నిర్వీర్యం అవుతుందని, సీఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్న విద్యారంగానికి ఉపయోగం లేకుండా పోతుందని, బడ్జెట్లో విద్యారంగానికి నిధులు తగ్గింపు, ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు ఇప్పటికీ లేదని , ముఖ్యమంత్రికి ఫుట్ బాల్ ఆటపై, అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ విద్యారంగంపై లేదని , ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను మొత్తం వెంటనే విడుదల చేయాలని, స్కిల్ యూనివర్సిటీలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల విలీన నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో విద్యార్థుల ఆగ్రహానికి ప్రభుత్వం బలికాక తప్పదని, విద్యార్థులకు ఇస్తామన్న ల్యాప్ టాప్ కు, ఎలక్ట్రిక్ స్కూటీలు, వెంటనే ఇవ్వాలని, మెదక్ జిల్లా కేంద్రంగా ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని మణికంఠ రెడ్డి హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ బాధ్యులు ఖలీక్ ,జిల్లా కార్యదర్శి దినకర్, రాష్ట్ర గర్ల్స్ వింగ్ కో కన్వీనర్ కండె విజేత, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మచ్చ రమేష్, జిల్లా ఆఫీస్ బేరర్ పాపయ్య, జిల్లా నాయకుడు తేజ, శివ, సంజన ,ప్రియాంక తదితరులు పాల్గొన్నారు

సత్యనారాయణ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి.



మెదక్ జిల్లా -22సెప్టెంబర్ (మహాప్రభ).
మెదక్ మండలం మక్తభూపతిపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుసంగి.సత్యనారాయణ గౌడ్ అమ్మమ్మ కుసంగి సత్యమ్మ సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మ దేవేందర్ రెడ్డి మంగళవారం మక్తభూపతిపూర్ గ్రామానికి చేరుకుని సత్యనారాయణ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. సత్యమ్మ మృతికి సంతాపం తెలిపి, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు ఎం. లావణ్య రెడ్డి, మెదక్ మండల పార్టీ అధ్యక్షుడు అంజ గౌడ్, మాజీ ఎంపీపీ కిష్టయ్య,మాజీ వైస్ మార్గం.ఎంపీపీ ఆంజనేయులు, పట్టణ పార్టీ కన్వీనర్, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు,మాజీ సర్పంచులు చెవిటి.అశోక్,గొల్ల గట్టయ్య,మాజీ ఎంపీటీసీ మాదిగుంట యాదగిరి, ఉపసర్పంచ్ బండమీది దుర్గయ్య, నాయకులు ముష్టి పెద్ద గంగయ్య, గొల్ల రాంలు, ఆకుల.కిషన్, గుమ్మల. బాలయ్య, బండమీది బాలరాజ్, సోషల్ మీడియా ఇంచార్జి ఎంబీపూర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కేసులను సకాలంలో పూర్తి చేయాలి.

హవేలీఘనపూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్.



మెదక్ జిల్లా -22సెప్టెంబర్ (మహాప్రభ).
కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ఆదేశించారు. మంగళవారం హవేలీఘనపూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని కేసుల వివరాలు, దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, రికార్డులను పరిశీలించారు. కేసుల దర్యాప్తులో అవసరమైన సాక్ష్యాధారాలను సేకరించి సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.పోలీస్ శాఖకు సంబంధించిన వివిధ అప్లికేషన్లలో డేటాను ఎప్పటికప్పుడు నమోదు చేసి అప్‌డేట్ చేయాలని సిబ్బందికి సూచించారు. గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. నిమజ్జన మార్గాలు, ప్రదేశాల్లో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా బందోబస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంట డియస్పి ప్రసన్న కుమార్, సీఐలు సందీప్ రెడ్డి,కృష్ణ మూర్తి, ఎసై సత్యనారాయణ సిబ్బంది ఉన్నారు.

ప్రజల మధ్యే.. అలుపెరగని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠ తిరుపతిరెడ్డి..





--ప్రజాసేవకు విరామం లేకుండా,కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండ.. కార్యకర్తలకు భరోసా..
-గ్రామగ్రామాన పర్యటన లో హోరెత్తులు.

మెదక్ జిల్లా -22సెప్టెంబర్ (మహాప్రభ).
పండుగ వేళల్లో ప్రజలతో మమేకమవుతూ.. కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ.. ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో గ్రామగ్రామాన తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకుంటున్నారు.
సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు మెదక్ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని పలు మండలాలు, గ్రామాల్లో తిరుపతిరెడ్డి పర్యటించారు. గణేష్ మండపాలను సందర్శించి గణనాథులను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు పలు ప్రాంతాల్లో జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలను కలుసుకుని వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.
ఒక్కరోజే 10 నుంచి 12 ప్రాంతాల్లో పర్యటన.
ఒక్కరోజులోనే సుమారు 10 నుంచి 12 ప్రాంతాల్లో పర్యటించిన తిరుపతిరెడ్డి.. ఎక్కడికి వెళ్లినా స్థానికులతో ఆప్యాయంగా మాట్లాడారు. గణేష్ ఉత్సవాల నిర్వహణ తీరును మండలి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజల నుంచి నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని భరోసా కల్పించారు.
కార్యకర్తల కుటుంబాలకు అండ.
పర్యటనలో భాగంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల కుటుంబాలను తిరుపతిరెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబం తన కుటుంబమేనని పేర్కొన్నారు.
బాధిత కుటుంబాలకు పరామర్శ.. ఆర్థిక సాయం.
నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను పరామర్శించిన తిరుపతిరెడ్డి.. వారి పరిస్థితులను తెలుసుకున్నారు. అవసరమైన వారికి తనవంతు ఆర్థిక సహాయం అందించారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ప్రజలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించవచ్చని చెప్పారు.
పదవి ఉన్నా.. లేకున్నా ప్రజల మధ్యనే.
ప్రజలకు సేవ చేయడానికి పదవి అవసరం లేదని తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వామి కావాలన్నదే తన ఉద్దేశమన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి ప్రజలతో నేరుగా మమేకం కావడమే తన లక్ష్యమని తెలిపారు.
ప్రజల యోగక్షేమాలే లక్ష్యంగా.
ఉదయం నుంచి రాత్రి వరకు వరుస కార్యక్రమాలతో బిజీగా ఉన్నప్పటికీ ప్రజలను కలిసేందుకు సమయం కేటాయిస్తున్నారు. పండుగలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు కార్యకర్తల కుటుంబాల పరామర్శ, బాధితులకు సహాయం వంటి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. దీంతో గ్రామాల్లో ఆయన పర్యటనలు చర్చనీయాంశంగా మారుతున్నాయి.
మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే: తిరుపతిరెడ్డి.
ఈ సందర్భంగా కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని అన్నారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబీమా, రైతుబంధు, మిషన్ భగీరథ వంటి పథకాలను అమలు చేశామని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు, రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన విమర్శించారు. మరో మూడేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు గతంలో అందించిన సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేస్తామని తెలిపారు.ప్రజలతోనే.. ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని తిరుపతిరెడ్డి స్పష్టం చేశారు.

గణేష్ నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు

మిడ్జిల్, -22సెప్టెంబర్ (మహాప్రభ).
గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలో పటిష్ట పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ తెలిపారు. క్లాక్ టవర్ కూడలి వద్ద సాధారణ వాహనాల రాకపోకలను నిలిపివేసి, గణేష్ విగ్రహాల నిమజ్జన వాహనాలకు మాత్రమే



అనుమతి ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్--రాయచూరు, చించోలి, భూత్పూర్ మార్గాల్లో వెళ్లే భారీ వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గాలను సూచించారు. ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని, శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించేందుకు సంయమనం పాటించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

త్వరలో సెంట్రలైజ్ కిచెన్ ప్రారంభోత్సవానికి సిద్ధం

--జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.



మెదక్ జిల్లా -22సెప్టెంబర్ (మహాప్రభ).
ముఖ్యమంత్రి అల్పాహారం పథకం ద్వారా మెదక్ ,సిద్దిపేట, కామారెడ్డి జిల్లాలకు అల్పాహారం అందించే సెంట్రలైజ్ కిచెన్ ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు.
మంగళవారం మెదక్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో తెలంగాణ ప్రభుత్వం ,హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సెంట్రలైడు కిచెన్ ను పరిశీలించారు.
కిచన్ సామాగ్రి, కిచెన్ యంత్రాలను పరిశీలించారు.కిచన్ యంత్రాల సామాగ్రి సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. త్వరలో గౌరవ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా సెంట్రలైజ్ కిచెన్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి అయిందన్నారు. ముఖ్యమంత్రి అల్పాహారం పథకం ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వర్తిస్తుందని, దీని ద్వారా పాఠశాలలో నాణ్యమైన చదువు తో పాటు పౌష్టికమైన అల్పాహారం కూడా అందుబాటులోకి వస్తుందన్నారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా 395 పాఠశాలలోని,30 వేల మంది విద్యార్థులకు వర్తిస్తుందన్నారు.
ఈ పథకం వల్ల ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయని, త ద్వారా విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డి ఈ వో రాజు, తహసిల్దార్ లక్ష్మణ్ బాబు,మెదక్ కిచెన్ ప్లాంట్ మేనేజర్ పునీత్ త్రిపాఠి , హెచ్ కె ఎం ట్రస్ట్ ఆర్గనైజర్ వీర ,డిస్ట్రిబ్యూషన్ మేనేజర్ నవీన్ ,జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం బ్రేక్ ఫాస్ట్ ఇన్చార్జ్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 27 న పర్యాటక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి.

-మెతుకు సీమ సాంప్రదాయ శోభాయాత్ర ,6 వేల మందితో ర్యాలీ.
-వివిధ కళారూపాల ప్రదర్శన.
-పర్యాటక ప్రాంతాలను విద్యుత్ కాంతులతో దేదీప్యమానంగా తీర్చిదిద్దాలి
-అదనపు కలెక్టర్ నగేష్.



మెదక్ జిల్లా -22సెప్టెంబర్ (మహాప్రభ).
పర్యాటక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ నగేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ చాంబర్లో జిల్లా లో నిర్వహించే ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లు, నిర్వహణపై పర్యాటక, విద్యా, పురావస్తు, అటవీ, ఇతర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ... చారిత్రక ఆలయాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాలు కల్పించాలని, అందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. యువ టూరిజం క్లబ్ లో నమోదయి ఉన్న విద్యార్థులకు పర్యాటక, వారసత్వ సంపద పై మండల, జిల్లా స్థాయి వ్యాసరచన, చిత్రలేఖన, వక్తృత్వ పోటీలను నిర్వహించాలని డీఈఓ, డిఐఈఓలకు సూచించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు పర్యాటకశాఖ ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. అధికారులకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించుకున్నారు. బారీగా జన సమీకరణ చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు . పర్యాటక ప్రాంతాలను విద్యుత్ కాంతులతో దేదీప్యమానంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ సమావేశంలో పర్యాటకశాఖ అధికారి, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, డి ఈ ఓ రాజు, ఈడీఎం సందీప్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎల్ల. ఎల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి.



మెదక్ జిల్లా -22సెప్టెంబర్ (మహాప్రభ).
హవేలీఘనపూర్ మండల పరిధిలోని శాలిపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఎల్ల ఎల్లయ్య కుటుంబాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మంగళవారం పరామర్శించారు.ఎల్లయ్య కుమారులు సాయిలు, సంతోష్‌లను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన నవనీత కుటుంబాన్ని కూడా కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పరామర్శించారు. ఇటీవల నవనీత మామ సంగయ్య మృతి చెందగా.. ఆ విషాదం నుంచి కోలుకోకముందే 20 రోజుల వ్యవధిలో ఆమె భర్త విట్టల్ కూడా గుండెపోటుతో మృతి చెందారు. ఒకేసారి మామ, భర్తను కోల్పోయిన నవనీతను పరామర్శించిన తిరుపతిరెడ్డి ఆమెకు మనోధైర్యం కల్పించారు. కుటుంబానికి అండగా ఉంటానని, ఆర్థిక సాయం అందిస్తానని హామీ ఇచ్చారు.వీరి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కసిరెడ్డి.మాణిక్య రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పచ్చంటి.లక్ష్మీపతి,అరవింద్, వల్ల ప్రశాంత్,దొమ్మాట నాగిరెడ్డి, దొమ్మాట.లక్ష్మారెడ్డి, చాకలి.యాదగిరి,చాకలి రాజు, గోన్లె.భాగయ్య,విఘ్నేష్, నరేందర్ రెడ్డి, స్వామి నాయక్, నవీన్ తదితరులు ఉన్నారు.

ఏడుపాయల హుండీ ఆదాయం రూ 49.26 లక్షలు



పాపన్నపేట, సెప్టెంబర్ 22 (మహాప్రభ)
మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. మంగళవారం ఆలయ సమీపం లోని గోకుల్ షెడ్ లో ఈఓ మఠం వీరేశం,దేవాదాయ శాఖ హుండీ పర్యవేక్షణ అధికారిణి విజయ లక్ష్మీ సమక్షంలో హుండీ లెక్కింపును చేపట్టారు. 80 రోజులకు గాను హుండీ ఆదాయం రూ.49.26.228 దేవస్థానానికి సమాకూరింది. మిశ్రమ బంగారం 80 గ్రాములు,మిశ్రమ వెండి 768 గ్రాములు వచ్చింది. ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్,కరీంనగర్ శ్రీ వెంకట అన్నమాచార్య సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



జూరాల జలాల కోసం బెంగళూరుకు తెలంగాణ ప్రజాప్రతినిధుల బృందం

-నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి నీటి విడుదల కోరుతూ డీకే శివకుమార్‌తో భేటీ



దేవరకద్ర నియోజకవర్గం సెప్టెంబర్ 22 మహాప్రభ
జూరాల ప్రాజెక్టుకు సాగునీటిని విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేల బృందం బెంగళూరుకు బయలుదేరింది. కర్ణాటకలోని నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి జూరాలకు నీటిని విడుదల చేయాల్సిందిగా కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను కలిసి విజ్ఞప్తి చేసేందుకు ఈ బృందం మంగళవారం శంషాబాద్ విమానాశ్రయం నుంచి బెంగళూరుకు పయనమైంది. ఈ బృందంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి (జీఎంఆర్), మేఘారెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తదితరులు బృందంలో ఉన్నారు.
జూరాల ప్రాజెక్టుపై ఆధారపడిన ఆయకట్టు రైతాంగానికి సాగునీటి అవసరాల దృష్ట్యా నారాయణపూర్ నుంచి నీటి విడుదల అంశాన్ని కర్ణాటక ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నారు. ఈ మేరకు డీకే శివకుమార్‌తో జరిగే భేటీలో జూరాలకు నీటి విడుదలపై చర్చించి, తెలంగాణ రైతాంగ ప్రయోజనాల కోసం నీటిని విడుదల చేయాలని కోరనున్నట్లు సమాచారం.
దేవరకద్ర నియోజకవర్గంతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జూరాల జలాలపై ఆధారపడిన రైతాంగానికి సాగునీరు అందించడంలో నారాయణపూర్ నుంచి వచ్చే నీరు కీలకంగా ఉండటంతో ప్రజాప్రతినిధుల బెంగళూరు పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది.

కాట్రియాల్‌లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం



రామాయంపేట సెప్టెంబర్ 22 మహాప్రభ
రామాయంపేట మండలం కాట్రియాల్ గ్రామంలో మంగళవారం సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్, బ్యాంకు మేనేజర్ శ్రీధర్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌బీఐ డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ఫండ్ ఆధ్వర్యంలో హవేలీ ఘన్‌పూర్ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం, ఎస్‌బీఐ సౌజన్యంతో విడ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు పొదుపు ప్రాధాన్యత, బ్యాంకు ఖాతాల నిర్వహణ, రుణ సదుపాయాలు, ప్రభుత్వ పథకాల ద్వారా లభించే బ్యాంకింగ్ సేవలు, డిజిటల్ బ్యాంకింగ్, యూపీఐ, ఏటీఎం, మొబైల్ బ్యాంకింగ్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ లావాదేవీల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. బ్యాంకు మేనేజర్ శ్రీధర్ మాట్లాడుతూ బ్యాంకింగ్ లావాదేవీల్లో భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఓటీపీ, ఏటీఎం పిన్, పాస్‌వర్డ్, ఖాతా వివరాలను అపరిచితులకు వెల్లడించరాదని సూచించారు. అవసరానికి అనుగుణంగా రుణాలను వినియోగించుకోవడంతో పాటు పొదుపు అలవాటును పెంపొందించుకోవాలని తెలిపారు. సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు ఆర్థిక విషయాలపై అవగాహన పెంచుకోవడం అవసరమన్నారు. బ్యాంకింగ్ సేవలను సురక్షితంగా వినియోగించుకుని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాబు, వీఓఏ ద్యాగాల రాజెల్లు, బ్యాంక్ మిత్ర కట్ట వెంకటలక్ష్మీ, మహిళా సంఘాల సభ్యులు, బిక్షపతి, శ్రీశైలం రెడ్డి, గ్రామస్తులు, విడ్స్ సంస్థ ప్రతినిధులు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేట సిద్దిపేట రోడ్డులో 45 నిమిషాల ట్రాఫిక్ జామ్.. స్కూల్ పిల్లలకు ఇబ్బందులు



రామాయంపేట సెప్టెంబర్ 22 మహాప్రభ
రామాయంపేట, మున్సిపాలిటీ పరిధిలో రామాయంపేట పట్టణంలోని సిద్దిపేట రోడ్డులో ఈరోజు ఉదయం సుమారు 45 నిమిషాల పాటు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. స్కూల్ టైం కావడంతో విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్కూల్‌కు వెళ్లే పిల్లలు సమయానికి చేరుకోలేక ఇబ్బంది పడ్డారు. ఈ రోడ్డులో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుండటంతో అధికారులు వెంటనే స్పందించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని, రోడ్డు పనులను త్వరగా చేపట్టాలని స్థానికులు, తల్లిదండ్రులు కోరుతున్నారు, అలాగే వినాయక నవరాత్రుల సందర్భంగా సిద్దిపేట రోడ్డు పై ఉన్న గుంతలను పూడ్చి రహదారిని గుంతలు లేకుండా సురక్షితంగా చేయాలని ప్రజలు కోరుతున్నారు అలాగే సిద్దిపేట రోడ్డు పక్కన ఉన్న కాంప్లెక్స్ ముందర వాహనదారులు నడి రోడ్డుపై నిలపడంతో యాక్సిడెంట్లు అవుతున్నాయి వెంటనే రోడ్డుపై పెట్టిన వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

నేడు పాపన్నపేటలో జిల్లా స్థాయి కబడ్డీ ఎంపికలు



పాపన్నపేట,22 సెప్టెంబర్, (మహాప్రభ)
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెదక్ జిల్లా స్థాయి జూనియర్ బాలురు, సబ్ జూనియర్ బాలికలకు కబడ్డీ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు మెదక్ జిల్లా కమిటీ చైర్మన్ ఎల్లయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సెలక్షన్స్ లో ఎంపిక అయినటువంటి కబడ్డీ జట్టు ఈనెల 26 నుండి 29 వరకు సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ లో జరిగే 52వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలురు సబ్ జూనియర్ బాలికల టోర్నీలో పాల్గొనే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. జూనియర్ బాలుర విభాగంలో 5-11-2006 తర్వాత జన్మించిన బాలురు అర్హులని, సబ్ జూనియర్ బాలికల విభాగంలో 13 డిసెంబర్ 2010 తర్వాత జన్మించిన బాలికలు అర్హులని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గలవారు ఆధార్ కార్డు తో పాటు పదవ తరగతి ఒరిజినల్ మెమో బర్త్ సర్టిఫికెట్ తీసుకొని సెలక్షన్ కి హాజరుకావాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాలకు 9010735121,9440529251,97050350810 నంబర్లలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

జి ఓ నంబర్ 97 ను రద్దు చేయాలనీ విద్యార్థుల ధర్నా.



మెదక్ జిల్లా -22సెప్టెంబర్ (మహాప్రభ).
జీవో నెంబర్ 97 ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని పాలిటెక్నిక్ విద్యార్థులతో కలిసి మెదక్ పట్టణం రాందాస్ చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున దీక్ష నిర్వహించారు. వారికీ మద్దతుగా బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ మద్దతు పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 97 ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో విద్యార్థులతో కలిసి బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దీక్ష తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేస్తామని బిజెపి నాయకులు హెచ్చరించారు రాందాస్ చౌరస్తా వద్ద బిజెపి నాయకులతో కలిసి పాలిటెక్నిక్ విద్యార్థులు "శక్తి వద్దు పాలిటెక్నిక్ ముద్దు," అని విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని ప్రైవేటీకరణ చేయాలని చూస్తుందని బిజెపి నాయకులు ఆరోపించారు ప్రజలకు కనీస అవసరాలైన విద్యా వైద్య పైనే కాంగ్రెస్ చిన్న చూపు ఎందుకని విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రులు విమర్శిస్తున్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు

దైవజనులు బర్నబాస్ పార్థివ దేహానికి నివాళులర్పించిన అధ్యక్షులు డేవిడ్ రాజ్



దేవరకొండ సెప్టెంబర్ 22 (మహా ప్రభ)
నల్గొండ పెద్ద బండ లోని బర్నబాస్ పార్థివదేహానికి నివాళులర్పించిన నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షులు దుబ్బా డేవిడ్ రాజు హాలియా మండల ఫెలోషిప్ ఉపాధ్యక్షులు పేర్ల జాన్ మార్క్ త్రిపురారం మండల ప్రెసిడెంట్ లూకాస్ సెక్రటరీ సామెల్

సూపర్ ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండండి

-పర్యావరణ శాస్త్రవేత్తల పిలుపు



బెంగళూరు సెప్టెంబర్ 22 (మహా ప్రభ)
సూపర్ ఎల్‌నినో కారణంగా వన్యప్రాణులపై, పర్యావరణ వ్యవస్థలపై పడే తీవ్ర ప్రభావాన్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని సుమారు 200 మంది పర్యావరణ శాస్త్రవేత్తలు తమ తోటి పరిశోధకులు, క్షేత్ర స్థాయి నిపుణులను కోరారు. ఎల్‌నినో ప్రభావాన్ని బాగా అర్థం చేసుకోవడానికి, దానిని అంచనా వేయడానికి పరిశోధన-పర్యవేక్షణ యత్నాలను ముమ్మరం చేయాలని సూచించారు. భారత్ సహా ప్రపంచంలోని పలు దేశాలపై ఎల్‌నినో ప్రభావం ఇప్పటికే ప్రారంభమైంది. ఇది చాలా తీవ్రంగా ఉంటుందని శాస్త్రవేత్తలు, అంతర్జాతీయ సంస్థలు హెచ్చరించాయి. మానవ చరిత్రలోనే ఇది అత్యంత వేడిగా ఉండే సంవత్సరాలలో ఒకటిగా నిలుస్తుందని వాతావరణ శాస్త్రవేత్త రాక్సీ మాథ్యూ కోల్ చెప్పారు. ఓ బలమైన ఎల్‌నినో ఏర్పడుతుందని, అది ఆగస్ట్-అక్టోబర్ మధ్య మరింత బలపడుతుందని ఐరాసకు చెందిన ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంఓ) జూలైలోనే తెలియజేసింది. ఈ నెల 3న అది స్థిరంగా ఏర్పడిందని తాజాగా ప్రకటించింది. రాబోయే కాలంలో ఇది మరింత బలమైన స్థాయికి చేరుకొని వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకూ కొనసాగుతుందని తెలిపింది. దీనివల్ల వర్షపాతం, ఉష్ణోగ్రతలపై తీవ్ర ప్రభావం పడుతుందని, అలాగే కొన్ని ప్రాంతాలలో వరదలు, కొన్ని ప్రాంతాలలో కరువు కాటకాలు సంభవిస్తాయని చెప్పింది. ఎల్‌నినో మన కళ్ల ముందే విశ్వరూపం చూపిస్తోందని ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ ఆందోళన వ్యక్తం చేశారు.

భారత్‌పై తీవ్ర ప్రభావం

రాబోయే నెలలలో సూపర్ ఎల్‌నినో మన దేశంపై అనేక రకాల వినాశకరమైన ప్రభావాలను చూపిస్తుందని 188 మంది భారతీయ పర్యావరణవేత్తలు ఈ నెల 16న 'కాల్ టు యాక్షన్' పేరిట ఓ ప్రకటనలో హెచ్చరించారు. వన్యప్రాణుల రక్షణకు, పర్యావరణ వ్యవస్థల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని వారు సూచించారు.

హెల్మెట్ లేకుండా పోలీస్ సిబ్బంది ప్రయాణం! రూల్స్ సామాన్యులకేనా?

- అంబర్‌పేట్‌లో ఘటనపై చర్చ.. నిబంధనల ఉల్లంఘన నిర్ధారణ అయితే చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్





అంబర్‌పేట్ - సెప్టెంబర్ 22 (మహాప్రభ)
ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ పోలీసులు కఠిన నిబంధనలు అమలు చేస్తూ, ఉల్లంఘనదారులకు ఈ-చలాన్లు జారీ చేస్తున్న నేపథ్యంలో.. పోలీస్ సిబ్బందే హెల్మెట్ లేకుండా ప్రయాణించినట్లు ఆరోపణలు రావడం చర్చనీయాంశంగా మారింది. అంబర్‌పేట్ ప్రధాన రహదారిపై ఈ ఘటనపై స్థానిక వాహనదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

సామాన్యుడి కెమెరాకు చిక్కిన సార్

అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన రహదారిపై పోలీస్ యూనిఫామ్‌లో ఉన్న ఓ సిబ్బంది ఎరుపు రంగు ద్విచక్ర వాహనంపై హెల్మెట్ లేకుండా ప్రయాణించినట్లు దృశ్యాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. సదరు వాహనం రిజిస్ట్రేషన్ నంబర్ TS 09 PC 3374గా పేర్కొంటున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై అధికారిక నిర్ధారణ రావాల్సి ఉంది.

సామాన్యులకే చలాన్లా?

హెల్మెట్ ధరించని సాధారణ వాహనదారులపై ట్రాఫిక్ పోలీసులు ఈ-చలాన్లు జారీ చేస్తున్నప్పుడు, పోలీస్ సిబ్బంది నిబంధనలు ఉల్లంఘించినా అదే విధంగా చర్యలు తీసుకుంటున్నారా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యత కలిగిన సిబ్బందే ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే ప్రజల్లో వ్యవస్థపై నమ్మకం ఎలా నిలుస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు.

ఉన్నతాధికారులు స్పందించాలి

TS 09 PC 3374 వాహనానికి సంబంధించిన వివరాలను పరిశీలించి, హెల్మెట్ నిబంధనల ఉల్లంఘన నిర్ధారణ అయితే చట్టప్రకారం ఈ-చలాన్ జారీ చేయాలని స్థానికులు కోరుతున్నారు. అవసరమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.చట్టం ముందు అందరూ సమానమే అనే సూత్రాన్ని ఆచరణలో చూపించాలని, ట్రాఫిక్ నిబంధనల అమలులో ఎలాంటి పక్షపాతం ఉండకూడదని స్థానిక వాహనదారులు పేర్కొంటున్నారు.

కార్మికులకు అతి తక్కువ వేతనాలు

- శారీరక శ్రమను గుర్తించడంలో సమాజం విఫలం: ఢిల్లీ హైకోర్టు



న్యూఢిల్లీ సెప్టెంబర్ 22 (మహా ప్రభ)
దేశంలోని కార్మికులకు అతి తక్కువ వేతనాలు లభిస్తున్నాయనీ, వారి విషయంలో తగిన శ్రద్ధ లేదనీ, వారి శారీరక శ్రమను గుర్తించి గౌరవించడంలో సమాజం విఫలమైందని ఢిల్లీ హైకోర్టు వ్యాఖ్యానించింది. తన నిద్రకు భంగం కలిగించవద్దని కోరిన ఓ కార్మికుడిపై దాడి చేసిన కేసులో నిందితునికి ట్రయల్ కోర్టు ఐదేండ్లు జైలుశిక్ష విధించగా.. దాన్ని సవాల్ చేస్తూ నిందితుడు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ సందర్భంగా ఉన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. "కఠినమైన శారీరక శ్రమ చేసే కూలీలు మరుసటి రోజు పనులకు సిద్ధం కావాలంటే.. వారికి రాత్రిపూట ప్రశాంతమైన నిద్ర అవసరం. అయితే.. దేశంలోని కార్మికుల పరిస్థితి దుర్భరంగా మారింది. వారికి తక్కువ వేతనాలు ఉంటాయి. ఎవరూ వారిని పట్టించుకోరు. పాశ్చాత్య దేశాల్లో శారీరక శ్రమకు తగిన వేతనం, విలువ ఇస్తారు. ఈ విషయంలో మన సమాజం విఫలం కావడం దయనీయం" అని హైకోర్టు వ్యాఖ్యానించింది.

దేవరకద్రలో వెల్లివిరియనున్న ఆధ్యాత్మిక శోభ..

కన్నుల పండువగా అఖండ దీపారాధన ముగింపు ఉత్సవాలు

-రేపే రామలింగేశ్వర, వీరప్పయ్య స్వాముల పీఠం వద్ద మహా పంచామృతాభిషేకాలు..

-తరలిరావాలని భక్తజనానికి పిలుపు

దేవరకద్ర సెప్టెంబర్ 22 మహాప్రభ
ఓం నమశ్శివాయ పంచాక్షరీ మంత్ర జపంతో దేవరకద్ర పట్టణం ఆధ్యాత్మిక పారవశ్యంలో మునిగితేలనుంది. పవిత్ర శ్రావణమాసంలో అత్యంత భక్తిశ్రద్ధలతో, నియమనిష్టలతో ప్రారంభించిన 'అఖండ దీపారాధన' కార్యక్రమం మహోన్నత ఘట్టానికి చేరుకుంది. ఈ దీపారాధన ముగింపు ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం (సెప్టెంబర్ 24, భాద్రపద శుద్ధ త్రయోదశి) పట్టణంలో కనీవినీ ఎరుగని రీతిలో బృహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది. వేదమంత్రాల సాక్షిగా మహాభిషేకాలు.. గురువారం ఉదయం 9 గంటలకు పవిత్ర గంగా పూజతో ఈ వేడుకలు లాంఛనంగా ప్రారంభం కానున్నాయి. అనంతరం భక్తజన కొంగుబంగారం



శ్రీ రామలింగేశ్వర స్వామి, మరియు కొంగుముడి ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ సద్గురు వీరప్పయ్య స్వామిల సన్నిధిలో వేదమంత్రోచ్చారణల మధ్య మహా పంచామృతాభిషేకాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. స్వామివార్ల కృపాకటాక్షాలు భక్తకోటిపై ప్రసరించేలా 'అఖండ దీప సమారాధన' కార్యక్రమాన్ని నిర్వాహకులు కన్నుల పండువగా నిర్వహించనున్నారు. భజన మండలుల నామసంకీర్తనలు, శివనామ స్మరణతో దేవాలయ ప్రాంగణం మార్మోగనుంది.

తరలిరావాలి.. తరించాలి..

అలౌకిక ఆనందాన్ని పంచే ఈ మహత్తర ఆధ్యాత్మిక వేడుకలో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, యువత, భజనపరులు, గ్రామంలోని పెద్దలు, భక్తులు తండోపతండాలుగా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ కోరుతోంది. కులమతాలకు, హోదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాలుపంచుకుని, స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి జన్మ ధన్యం చేసుకోవాలని శ్రీశ్రీశ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈఓ) శివానంద చారి, దేవరకద్ర గ్రామ పెద్దలు ఒక సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. బ్రహ్మాండ నాయకుని ఆశీస్సులు పొందేందుకు ఇదే సువర్ణావకాశమని వారు పేర్కొన్నారు.

దేవరకద్రలో గులాబీ నేతలకు బ్రహ్మారథం





-'బడా గణనాథుని' సాక్షిగా కరణం రాజు, దొబ్బ

-ఆంజనేయులకు ఘన సత్కారాలు!

- అడుగడుగునా బ్రహ్మాండమైన స్వాగతం పలికిన యువత

-తీగలప్ప కట్ట వద్ద బడా గణనాథుని దర్శనం.. ముదిరాజ్ సంఘం ఆత్మీయ సన్మానం

- ఎస్సీ వాడ, అంబేద్కర్ నగర్‌లో అంబరాన్నంటిన సంబరం

దేవరకద్ర: సెప్టెంబర్ 22 మహాప్రభ
దేవరకద్ర పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాల కోలాహలం ఒకవైపు ఉంటే.. స్థానిక బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కరణం రాజు, దొబ్బలి ఆంజనేయుల పర్యటనతో పండుగ వాతావరణం మరింత రెట్టింపయింది. నిరంతరం ప్రజల మధ్య ఉండే ఈ గులాబీ నేతలకు దేవరకద్ర ప్రజలు, యువత అడుగడుగునా బ్రహ్మారథం పట్టారు. మంగళవారం పట్టణంలో వారు చేసిన పర్యటన ఆత్మీయ సమ్మేళనాన్ని తలపించింది. దేవరకద్రలోని ప్రముఖ తీగలప్ప కట్ట వద్ద ప్రతిష్టించిన ప్రసిద్ధ "బడా గణనాథుని"ని కరణం రాజు, దొబ్బలి ఆంజనేయులు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నేతలు, యువకులు నాయకులిద్దరికీ ఆత్మీయ స్వాగతం పలికారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, కమిటీ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి కరణం రాజు, దొబ్బలి ఆంజనేయులను శాలువాలతో కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకుపోతూ ముందుకు సాగుతున్న నాయకుల పట్ల ముదిరాజ్ యువకులు తమ అభిమానాన్ని చాటుకున్నారు.

దళితవాడలో ఆత్మీయ స్వాగతం:

బడా గణనాథుని దర్శనానంతరం నాయకులు స్థానిక ఎస్సీ వాడ (అంబేద్కర్ నగర్)కు చేరుకోగా, అక్కడి యువకులు, కాలనీవాసులు వారికి బ్రహ్మాండమైన స్వాగతం పలికారు. జైకారుల మధ్య దళితవాడలోకి ఆహ్వానించారు. అంబేద్కర్ నగర్ యువకులు ఒక్కతాటిపై నిలిచి కరణం రాజు, ఆంజనేయులను శాలువాలతో సన్మానించి తమ గుండెల్లో ఉన్న స్థానాన్ని ప్రదర్శించారు.

ఉత్సవాల వేళ దేవరకద్రలోని ప్రతి వీధిలోనూ ఈ ఇద్దరు నాయకులకు లభిస్తున్న విశేష ఆదరణ, అన్ని వర్గాల నుంచి వస్తున్న అపూర్వ స్పందన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ ప్రజలతో వారు మమేకమవుతున్న తీరు పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

ఢిల్లీలో మరో దారుణం

మైనర్‌పై సామూహిక లైంగికదాడి

పోలీసులమంటూ బాలికపై అఘాయిత్యం కల్కాజీ మందిర్ సమీపంలోని

ఆస్థా కుంజ్ పార్కులో ఘటన

న్యూఢిల్లీ సెప్టెంబర్ 22 (మహా ప్రభ)
దేశ రాజధాని ఢిల్లీలో మరో దారుణం జరిగింది. ఓ మైనర్‌పై ఇటీవల జరిగిన లైంగికదాడి ఘటన మరువకముందే తాజాగా మరో ఘటన చోటుచేసుకుంది. పోలీసులమంటూ ముగ్గురు వ్యక్తులు ఓ బాలికను , ఆమె స్నేహితుడిని బెదిరించి బాలికపై సామూహిక లైంగికదాడికి పాల్పడ్డారు. ఈ ఘటన ఢిల్లీలోని కల్కాజీ మందిర్ సమీపంలోని ఆస్థా కుంజ్ పార్కులో సోమవారం రాత్రి జరిగినట్టు పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో పోలీసులు ఓ నిందితుడిని పట్టుకోవడానికి ప్రయత్నించగా అతడు వారిపై కాల్పులు జరిపాడు. అనంతరం పోలీసులు నిందితుడిపై కాల్పులు జరిపి అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు. ఈ ఘటనలతో స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క మైనర్లపై జరుగుతున్న అక్కత్యాలు, మహిళల భద్రత విషయంలో అక్కడి బీజేపీ సర్కార్ పూర్తిగా విఫలమైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బాధితురాలు తన స్నేహితుడితో కలిసి సోమవారం రాత్రి 7 గంటల సమయంలో కల్కాజీ మందిర్‌కు వెళ్లింది. ఆలయంలో ప్రార్థనలు ముగించుకున్న అనంతరం వారిద్దరూ రాత్రి 7.30 గంటల ప్రాంతంలో సమీపంలోని ఆస్థా కుంజ్ పార్కుకు వెళ్లారు. అక్కడికి ముగ్గురు వ్యక్తులు వచ్చి తాము పోలీసులమంటూ బాలిక, ఆమె స్నేహితుడిని నమ్మించారు.

అనంతరం కత్తి, తుపాకీ చూపించి వారిద్దరినీ బెదిరించారు. నిందితులు బాలికను ఆమె స్నేహితుడి నుంచి దూరం చేసి పార్కులోని నిర్మానుష్య



ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ ముగ్గురు వ్యక్తులు కలిసి బాలికపై సామూహిక లైంగిక దాడికి పాల్పడినట్లు బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా పోలీసులు వెల్లడించారు. విషయం ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించి వారు అక్కడి నుంచి పరారైనట్లు తెలిపారు. ఈ ఘటనపై రాత్రి సుమారు 8.45 గంటలకు తమకు పీసీఆర్ కాల్ అందిందని, దీంతో పోలీసు సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని బాధిత బాలికను ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఆమె వాంగ్మూలం ఆధారంగా నిందితులపై పోక్సో చట్టంతో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు. కేసు దర్యాప్తులో భాగంగా క్రైమ్, ఫోరెన్సిక్ బృందాలు ఘటనా స్థలాన్ని పార్కు, పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

పోలీసులపై మూడు రౌండ్ల కాల్పులు

దర్యాప్తు కొనసాగుతున్న సమయంలో అమర్ కాలనీలోని డీఎం కార్యాలయం వద్ద ఓ నిందితుడు ఉన్నట్టు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని నిందితుడిని పట్టుకునేందుకు ప్రయత్నించగా నిందితుడు పోలీసులపై మూడు రౌండ్ల కాల్పులు జరిపినట్టు అధికారులు తెలిపారు. ఈ క్రమంలో ఓ తూటా హెడ్ కానిస్టేబుల్ రాజేశ్ ధరించిన బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌కు తగిలిందని చెప్పారు. దీంతో ఆత్మరక్షణ కోసం పోలీసులు రెండు రౌండ్ల కాల్పులు జరపగా నిందితుడి కాలికి బుల్లెట్ గాయమైనట్టు తెలిపారు. అనంతరం అతడిని అరెస్టు చేసి చికిత్స కోసం ఆస్పత్రికి తరలించినట్టు తెలిపారు. ఈ కేసులో ఒక నిందితుడు పోలీసులకు చిక్కగా, మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. వారి కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు.



‘రణబాలి’ నుంచి ‘ఏందయ్యా స్వామి’ పాట విడుదల

టాలీవుడ్‌లో ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందిన జోడీల్లో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జోడీ ఒకటి. ‘గీత గోవిందం’, ‘డియర్ కామ్రేడ్’ చిత్రాల్లో కలిసి నటించిన ఈ జంట మరోసారి ‘రణబాలి’ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి ‘ఏందయ్యా స్వామి’ అనే పూర్తి పాట్టను చిత్రబృందం విడుదల చేసింది. ‘ఏందయ్యా స్వామి’ పాటకు అజయ్--అతుల్ సంగీతం అందించారు. పల్లెటూరి జానపద శైలికి ఆధునిక మెలోడీ స్వరాలను జోడిస్తూ పాటను ప్రత్యేకంగా రూపొందించారు. మొదటిసారి వినగానే శ్రోతలను ఆకట్టుకునేలా సంగీతాన్ని తీర్చిదిద్దారు. పాటలోని సాహిత్యం కూడా గ్రామీణ ప్రేమ, భావోద్వేగాలను ప్రతిబింబించేలా సాగుతుంది.ఏందయ్యా స్వామి.. ఇంతగా గాస్తాంది.. ఎన్నెలా ఊపేస్తా ఉంది” అంటూ సాగే పదాలు పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించే పదజాలం, జానపద బాణి, మెలోడీ కలయిక పాటకు ప్రత్యేకమైన అనుభూతిని అందిస్తున్నాయి. ఈ పాటలో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న మధ్య కెమిస్ట్రీ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. గతంలో ‘గీత గోవిందం’, ‘డియర్ కామ్రేడ్’ సినిమాల్లో ఈ జోడీకి వచ్చిన ఆదరణ నేపథ్యంలో.. ‘రణబాలి’లో వీరిద్దరినీ కలిసి చూడటంపై అభిమానుల్లో మొదటి నుంచే ఆసక్తి ఉంది. తాజాగా విడుదలైన పాటలో వీరిద్దరి మధ్య కనిపించే ప్రేమ, భావోద్వేగాలు, సహజమైన హావభావాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా పాత్రలకు తగ్గట్టుగా విజయ్, రష్మిక కనిపిస్తున్న తీరు సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. పాటలోని దృశ్యాల్లో పల్లెటూరి వాతావరణాన్ని సహజంగా చూపించే ప్రయత్నం కనిపిస్తోంది. పాత్రల దుస్తులు, పరిసరాలు, విజువల్స్ అన్నీ కథ జరిగే ప్రాంతానికి తగ్గట్టుగా ఉండటంతో పాటకు మరింత సహజత్వం వచ్చింది. ‘ఏందయ్యా స్వామి’ పాట విడుదలైన వెంటనే ప్రేక్షకుల నుంచి స్పందన మొదలైంది. ముఖ్యంగా పాటలోని జానపద శైలి, సంగీత కూర్పు, సాహిత్యం గురించి అభిమానులు చర్చించుకుంటున్నారు. విజయ్ దేవరకొండ--రష్మిక జోడీని మరోసారి తెరపై చూడబోతుండటంతో వారి అభిమానుల్లోనూ ఈ పాటపై ఆసక్తి కనిపిస్తోంది. గాయకుల ఆలాపన, సాహిత్యానికి అనుగుణంగా రూపొందించిన దృశ్యాలు పాటకు ప్రత్యేకమైన వాతావరణాన్ని తీసుకొచ్చాయి.



ట్రైలర్ లేకుండానే ‘ది ప్యారడైజ్’ జోరు..

-అడ్వాన్స్ బుకింగ్స్‌తో రూ.20 కోట్లకు చేరువ..

పెద్ద సినిమాల విడుదలకు ముందు ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచడంలో థియేట్రికల్ ట్రైలర్‌ది కీలక పాత్ర. కథ, హీరో పాత్ర, యాక్షన్ సన్నివేశాలు, దర్శకుడి విజన్ వంటి అంశాలను ట్రైలర్ ద్వారా చూపిస్తూ సినిమాపై అంచనాలను మరింత పెంచుతారు. అయితే నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కిన ‘ది ప్యారడైజ్’ మాత్రం ఇందుకు భిన్నంగా ముందుకు సాగుతోంది. ఇప్పటివరకు థియేట్రికల్ ట్రైలర్ విడుదల చేయకపోయినా.. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఉన్న క్రేజ్ ఏమాత్రం తగ్గడం లేదు. విడుదలకు ముందే టికెట్ కౌంటర్ల వద్ద ఈ సినిమా బలమైన జోరు చూపిస్తోంది. సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రానున్న ‘ది ప్యారడైజ్’కు ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ మొదలయ్యాయిమొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా నమోదవుతున్న ముందస్తు టికెట్ విక్రయాలు వేగంగా పెరుగుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం తొలి రోజు అడ్వాన్స్ బుకింగ్స్ ఇప్పటికే రూ.20 కోట్ల మార్క్‌కు చేరువైనట్లు తెలుస్తోంది. దీంతో ట్రేడ్ వర్గాల్లోనూ ఈ సినిమాపై ఆసక్తి పెరిగింది. విడుదలకు ఇంకా సమయం ఉండగానే ఈ స్థాయిలో వసూళ్లు నమోదవుతుండటం సినిమాకు ఉన్న ముందస్తు క్రేజ్‌ను తెలియజేస్తోంది. ‘ది ప్యారడైజ్’పై అంచనాలు పెరగడానికి సినిమాలోని పాటలు కూడా ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. అనిరుధ్ రవిచందర్ అందించిన సంగీతం ఇప్పటికే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ముఖ్యంగా కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించిన ‘యేషానాగుల’ పాట విడుదలైన తర్వాత ప్రత్యేకంగా వైరల్ అయింది. పాలమూరు జానపద బాణీకి మాస్ టచ్ జోడించడంతో ఈ పాటకు మంచి స్పందన లభించింది. ప్రభ బంగారిగల్ల, అద్దుల జంగిరెడ్డి ఆలపించిన ఈ పాట వినాయక చవితి వేడుకల్లోనూ విస్తృతంగా వినిపించింది. దీంతో పాటకు మరింత గుర్తింపు వచ్చింది. సినిమా ప్రీరిలీజ్ కార్యక్రమంలో చిత్రబృందం ఈ పాటకు ప్రత్యేకంగా డ్యాన్స్ ప్రదర్శన ఇవ్వడం కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఈ పాటకు వచ్చిన స్పందనతో ‘ది ప్యారడైజ్’లో సంగీతానికి ఎంత ప్రాధాన్యత ఉందో మరోసారి స్పష్టమైంది.ఇక జంగిరెడ్డి, అర్జున్ చండీ పాడిన ‘ఆయా షేర్’ పాట కూడా సినిమాపై ఆసక్తిని పెంచింది. ఈ పాటలోని తీవ్రత, నాని పాత్రను చూపించిన తీరు ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచాయి. ఇప్పటివరకు విడుదలైన ఈ రెండు పాటలే సినిమాకు సంబంధించిన సంగీతంపై అంచనాలను గణనీయంగా పెంచాయి. సాధారణంగా భారీ సినిమాలకు ట్రైలర్ విడుదలైన తర్వాత అడ్వాన్స్ బుకింగ్స్‌లో మరింత వేగం కనిపిస్తుంది. అయితే ‘ది ప్యారడైజ్’ విషయంలో ఇప్పటివరకు థియేట్రికల్ ట్రైలర్ విడుదల కాకపోయినా ముందస్తు టికెట్ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ‘ది ప్యారడైజ్’ సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. అయితే తెలుగు రాష్ట్రాల్లో మాత్రం సెప్టెంబర్ 23 బుధవారం రాత్రి నుంచే ప్రత్యేక ప్రీమియర్ షోలు ప్రదర్శించేందుకు అనుమతులు లభించాయి. దీంతో నాని అభిమానులు, సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రేక్షకులకు ఒక రోజు ముందుగానే సినిమాను చూసే అవకాశం లభించనుంది.



నెక్స్ట్ మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సారా అర్జున్

చైల్డ్ ఆర్టిస్ట్ నుండి హీరోయిన్‌గా మారిన సారా అర్జున్, దురందర్ సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సినిమా విజయంతో ఆమె కెరీర్‌లో దూసుకుపోతుందని అంచనా వేసినా, అనూహ్యంగా గ్యాప్ వచ్చింది. ఇప్పుడు, దీర్ఘకాల విరామం తర్వాత సారా అర్జున్ తన కొత్త ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. శుద్ధ్ దేశీ రొమాన్స్, బ్యాండ్ బాజా బారాత్ వంటి యూత్ ఫుల్ చిత్రాలను రూపొందించిన మనీష్ శర్మ దర్శకత్వంలో ఆమె నటించనున్నారు. ఈ చిత్రంలో సప్నే వర్సెస్ ఎవ్రీవన్ ఫేమ్ అమ్రిష్ వర్మ సారా అర్జున్ సరసన హీరోగా కనిపించనున్నారు. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ సినిమా త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లేందుకు సిద్ధంగా ఉంది. దురందర్ సక్సెస్ ఆమెకు పాన్ ఇండియా క్రేజ్ తెచ్చినప్పటికీ, స్టార్ హీరోల సరసన అవకాశాలు రాలేదు. ఈ కొత్త సినిమాతో యంగ్ హీరోతో కలిసి మరోసారి తనను తాను నిరూపించుకోవడానికి సారా సిద్ధంగా ఉన్నారు.

ప్రభాస్ ‘ఫౌజీ’కి షాక్..

డిసెంబర్ 3 విడుదల లేదు



హైదరాబాద్: పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం ‘ఫౌజీ’ విడుదల వాయిదా పడింది. తొలుత ఈ సినిమాను డిసెంబర్ 3న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు ప్రకటించినప్పటికీ, తాజాగా ఆ తేదీకి సినిమా రానట్టుగా నిర్మాత రవి శంకర్ స్పష్టం చేశారు. ‘ది ప్యారడైజ్’ ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ‘ఫౌజీ’ అనుకున్న సమయానికి కాకుండా కొంత ఆలస్యంగా ప్రేక్షకుల ముందుకు వస్తుందని వెల్లడించారు. దీంతో డిసెంబర్ 3 విడుదలపై నెలకొన్న సందేహాలకు తెరపడింది. హను రాఘవపూడి దర్శకత్వంలో పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రభాస్ సైనికుడి పాత్రలో కనిపించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రంతో ఇమాన్వి కథానాయికగా సినీ పరిశ్రమకు పరిచయం కానున్నారు. సినిమా విడుదల ఆలస్యమైనప్పటికీ, మరింత మెరుగైన అవుట్‌పుట్ కోసం మేకర్స్ అదనపు సమయం తీసుకుంటున్నట్లు సమాచారం. కొత్త విడుదల తేదీని త్వరలో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. దీంతో ప్రస్తుతం ప్రభాస్ అభిమానుల దృష్టి ‘ఫౌజీ’ కొత్త రిలీజ్ డేట్‌పైనే నిలిచింది..

కర్ణుడిగా రాఘవ లారెన్స్..

‘మహావీర్ కర్ణ’ ప్రకటన

హైదరాబాద్: నటుడు, దర్శకుడు రాఘవ లారెన్స్ హీరోగా మరో భారీ పాన్ ఇండియా చిత్రం తెరకెక్కనుంది. ‘మహావీర్ కర్ణ’ పేరుతో రూపొందుతున్న ఈ చిత్రంలో లారెన్స్ మహాభారతంలోని ప్రముఖ యోధుడు కర్ణుడి పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాకు టాలీవుడ్ దర్శకుడు రమేష్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా విడుదల చేసిన ఫస్ట్ లుక్‌లో కర్ణుడి వేషధారణలో రాఘవ లారెన్స్ గంభీరంగా కనిపిస్తూ ఆకట్టుకున్నారు. దీంతో సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. మహాభారతంలో కర్ణుడి జీవితం, అతని వీరత్వం, దానగుణం, స్నేహానికి కట్టుబడి నిలిచిన వ్యక్తిత్వాన్ని ఈ చిత్రంలో ఆవిష్కరించనున్నట్లు తెలుస్తోంది. బాలీవుడ్‌కు చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థ పెన్ స్టూడియోస్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. అత్యాధునిక సాంకేతికత, విజువల్ ఎఫెక్ట్స్‌తో రూపొందనున్న ఈ సినిమాను తెలుగు, తమిళం, హిందీతో పాటు పలు భారతీయ భాషల్లో విడుదల చేయనున్నారు. యుద్ధ సన్నివేశాలు, భారీ సెట్లు ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.



Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com